RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 320 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, జూన్, 10, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/-

MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 320 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, June,10,2025 | PAGES : 8 RS : 4 /-



## సీఎంను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి

**మక్తల్,జూన్ 9,తెలంగాణ దిశ:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని రాష్ట్ర మంత్రి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కుటుంబ సమేతంగా కలుసుకున్నారు. రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఇవాళ ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా మీ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కోసం పని చేస్తానన్నారు. మంత్రివర్గంలో తనకు అవకాశం ఇచ్చినందుకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మంత్రి సతీమణి లలితతో పాటు కుమారులున్నారు.




## కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు

**శాఖల పునర్వ్యవస్థీకరణ కూడా చేపట్టే అవకాశం**
**అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం**
**అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం**

**హైదరాబాద్,జూన్9,తెలంగాణ దిశ:** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.



## ట్రంప్‌తో వివాదం.. కుమారుడు ఎలాన్ మస్క్‌కు తండ్రి ఎర్రోల్ మస్క్ కీలక సూచన

**- డొనాల్డ్ ట్రంప్, ఎలాన్ మస్క్ మధ్య తీవ్రస్థాయిలో బహిరంగ వివాదం**
**- రిపబ్లికన్ల పన్ను బిల్లుపై మస్క్ విమర్శలతో మొదలైన గొడవ**
**- ట్రంప్ గెలుపు తనవల్లేనని, ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఆయన పేరుందని మస్క్ ఆరోపణ**
**- మస్క్‌పై ట్రంప్ తీవ్ర వ్యాఖ్యలు.. ప్రభుత్వ కాంట్రాక్టుల రద్దు హెచ్చరిక**

ఢిల్లీ,: ఒకప్పుడు అత్యంత సన్నిహితంగా మెలిగిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్,టెక్ బిలియనీర్, ప్రపంచకుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు అనూహ్యంగా దెబ్బతిన్నాయి. వీరిద్దరి మధ్య చెలరేగిన తీవ్రమైన బహిరంగ వివాదం ఇప్పుడు వాషింగ్టన్, వాల్ స్ట్రీట్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ పరిణామం ఇరు వర్గాల్లోనూ ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వివాదంపై ఎలాన్ మస్క్ తండ్రి ఎర్రోల్ మస్క్ తాజాగా స్పందించారు.తన కుమారుడు ఈ వివాదానికి ముగింపు పలకాలని ఆయన కోరారు. 'ఈ గొడవ చల్లారేలా చూసుకో' అని తాను ఎలాన్‌కు సందేశం పంపినట్లు ఎర్రోల్ తెలిపారు. తన కుమారుడి ప్రవర్తనకు తీవ్రమైన ఒత్తిడి కారణమై ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ వివాదంలో తన కుమారుడిపై ట్రంప్ కచ్చితంగా పైచేయి సాధిస్తారని ఎర్రోల్ తెలిపారు. "అమెరికాలో మెజారిటీ ప్రజలచే ఎన్నుకోబడినందున ట్రంప్ కచ్చితంగా విజయం సాధిస్తారు" అని ఆయన జోస్యం చెప్పారు. గత వారం రిపబ్లికన్ల పన్ను, బడ్జెట్ బిల్లుపై ఎలాన్ మస్క్ చేసిన విమర్శలతో ఈ వివాదానికి బీజం పడింది. గురువారం నాటికి ఈ గొడవ తారాస్థాయికి చేరింది. ఇరువురూ సోషల్ మీడియా వేదికగా ఒకరిపై ఒకరు తీవ్ర ఆరోపణలు, దూషణలు చేసుకున్నారు.



## న్నికల డేటాను ఎప్పటికి అందిస్తారో ఇసి చెప్పగలదా ?

**లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ**

న్యూఢిల్లీ: హర్యానా, మహారాష్ట్రల ఎన్నికల సమాచారాన్ని ఎప్పటికిఅందిస్తారో చెప్పగలరా అనిలోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోమవారం ఎన్నికకమిషన్ (ఇసి)ని ప్రశ్నించారు. హర్యానా, మహారాష్ట్రలకు సంబంధించిన ఓటర్ల జాబితా డేటాను వెల్లడించాలన్న ఇసి నిర్ణయాన్ని ప్రశంసిస్తూ.. ఈ నిర్ణయం " గొప్ప మొదటి అడుగు" అని అన్నారు. ఎన్నికల సమాచారాన్ని డిజిటల్, మెషీన్ రీడబుల్ ఫార్మాట్‌లోఅందించే కచ్చితమైన తేదీని ప్రకటించాలని ఇసిని కోరారు. కాంగ్రెస్ విజ్ఞప్తి మేరకు 2009 నుండి 2024 వరకు హర్యానా మరియు మహారాష్ట్రల ఓటర్ల జాబితాను వెల్లడిస్తామన్న ఇసి ప్రకటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న రాహుల్ గాంధీ ఆరోపణలపై కేంద్ర ఎన్నికల కమిషన్ వర్గాలు ఆదివారం స్పందించిన సంగతి తెలిసిందే. ఎన్నికల కమిషన్‌కు రాహుల్ ఇప్పటి వరకులేఖ రాయలేదని, సమావేశం ఏర్పాటు చేయా లని కూడా కోరలేదని పేర్కొన్నాయి.ఆయన అధికారికంగా లేఖ రాసినపుడే ఇసి స్పందిస్తుందని ఆ వర్గాలు తెలిపాయి.




## నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

**- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం**
**- సిడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు**
**- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం**
**- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ**
**- కమిషన్ ముందు హరీష్ రావు వాంజ్ఞాలం**
**- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి**

హైదరాబాద్,జూన్9,తెలంగాణ దిశ: మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు.

## ఎసిబి విచారణకు సిసోడియా గైర్హాజరు



న్యూఢిల్లీ :అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) విచారణకు ఆప్ నేత, మాజీ మంత్రి మనీష్ సిసోడియా గైర్హాజరయ్యారు. సిసోడియా సోమవారం విచారణకు హాజరుకాలేరని ఆయన న్యాయవాది తెలిపారని ఎసిబి వర్గాలు తెలిపాయి. మరోరోజు విచారణ కోసం సమన్లు పంపనున్నట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. రూ. 2,000 కోట్ల తరగతి గదుల కుంభకోణంలో జూన్ 6, 9 తేదీల్లో విచారణకు హాజరుకావాలంటూ ఆప్ నేతలు సత్యేందర్ జైన్, మనీష్ సిసోడియాలకు ఎసిబి సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. జూన్ 6 (శుక్రవారం) సత్యేందర్ జైన్ విచారణకు హాజరయ్యారు. ఐదుగంటలకు పైగా ఎసిబి ప్రశ్నించింది.




## ప్రైవేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారమే?

**అధిక ధరలకు పుస్తకాలు, డ్రెస్సులు..! ఆందోళనలు వస్తున్నా పట్టించుకోని అధికారులు..?**

**విజయవాడ,జూన్9,తెలంగాణ దిశ:** ప్రైవేట్ స్కూళ్లతో పాటు కార్పోరేట్ స్కూళ్లలో ప్రతిదీ వ్యాపారంగానే మారింది. ఫీజుల భారమే అనుకుంటే పుస్తకాలు, డ్రెస్సులు, పెన్నులు, పెన్సిళ్లు అన్నీకూడా వ్యాపర వస్తువులుగా మారాయి. భుత్వ నిబంధనల ప్రకారం గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లోని పాఠ్యాంశాలను మాత్రమే బోధించాలి. దీనికి సంబంధించి వారి విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఎంఇఒ కార్యాలయం ద్వారా పాఠ్యపుస్తకాలు తెప్పించుకోవాలి. ఆ రేట్లకే విద్యార్థులకు పుస్తకాలను ఇవ్వాలి. నోటు– పుస్తకాలు విద్యార్థుల అవసరాన్ని బట్టి తల్లిదండ్రులు సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అయితే పాఠ్య పుస్తకాలు, నోటు– పుస్తకాలవిక్రయాల్లో ప్రయివేటు–పాఠశాలల యాజమాన్యాల ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి.





## 2.99 లక్షల కోట్లతో అమృత్ 2 అమలు చేస్తున్నాం

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**కరీంనగర్,తెలంగాణ దిశ:** అమృత్ 2 పథకం కింద దేశవ్యాప్తంగా పట్టణాల్లో నివసించే వారికి నీళ్లను అందించేందుకు రూ.2 లక్షల 99 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ సహా య మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడిం చారు. ఇందులో కేంద్ర వాటా కింద 76 వేల 760 కోట్ల రూపాయలను కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన మొత్తాన్ని ఆయా రాష్ట్రాలు, నగర పాలక సంస్థలు సమీకరించుకుంటున్నాయని పేర్కొన్నారు. అందులో భాగంగా అమృత్ 1, అమృత్ 2.0 కింద తెలంగాణలో మొత్తం 6 వేల 876 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. చొప్పదండి పట్టణంలోని నల్లాల బావి వద్ద స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ తో కలిసి రూ.36.3 కోట్ల వ్యయంతో 'వాటర్ ఇంప్రూవ్ మెంట్, స్కీంకు కేంద్ర మంత్రి శంకుస్థాపన చేశారు

# షటర్లు స్వాధీనం చేసుకోవాలి..








## అద్దె సొమ్మును రికవరీ చేయాలి..,

### జై జవాన్ కాలనీ షటర్ల పై ప్రజావాణిలో ఫిర్యాదు...

**ఏఎస్‌రావునగర్ జూన్ 09, (తెలంగాణ దిశ):** జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జై జవాన్ కాలనీలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన పది షెటర్లు కలిగిన వ్యాపార భవన సముదాయాన్ని జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇప్పటివరకు అద్దె రూపంలో వచ్చిన సుమారు కోటి రూపాయలను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాదూరి గగన్ కుమార్ సోమవారం జిహెచ్ఎంసి ప్రజావాణిలో జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్ కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. జైజవాన్ కాలనీలోని జిహెచ్ఎంసి కి సంబంధించి 10 కమర్షియల్ షట్టర్స్ షాపింగ్ కాంప్లెక్స్ విషయమై 2014 నుండి గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విధాలుగా జిహెచ్ఎంసి అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్పందించలేదన్నారు. ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. జిహెచ్ఎంసి స్టాండింగ్ కౌన్సిల్ లీగల్ ఒపీనియన్ ప్రకారం షాపింగ్ కాంప్లెక్స్ జిహెచ్ఎంసికి చంద్రదేనని గుర్తించినట్లు వివరించారు. ఈ కమర్షియల్ సెంటర్లకు గతంలో టాక్స్ అసెస్మెంట్ చేసిన నాటి కాప్రా జిహెచ్ఎంసి రెవెన్యూ అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించి నట్లు తెలిపారు. షట్టర్లకు పిటిఐ నంబర్లు అడిషనల్ కమిషనర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో రద్దు చేశారని గుర్తు చేశారు. జిహెచ్ఎంసి కాప్రా ఇంజనీరిం గ్ విభాగం అధికారులు కమర్షియల్ షట్టర్లను స్వాధీనం చేసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్టేట్ అధికారులకు తెలియజే యాలని ఇందుకు అనుగుణంగా ఎస్టేట్ అధికారులు 10కమర్షియల్ షట్టర్లను ఓపెన్ యాక్షన్ నిర్వహించాలనిఉన్నతాధికారుల ఆదేశించినట్లు తెలిపారు. అయినప్పటికీ కాప్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్, డిప్యూటీ కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలే దని వివరిం చారు. ఈ విషయంలో ఇప్పటికే నెలలు గడుస్తున్న కాప్రా అధికారులు షట్టర్లను ఎందుకు స్వాధీనం చేసుకోవడంలేదో అర్థం కావడం లేదన్నారు. దీంతో ప్రతి నెల 50నుండి 60 వేల రూపాయలు అంటే ఇప్పటివరకు గత 12 సంవత్సరాలుగా ఈ 10 కమర్షియల్ షెటర్స్ పై రెంట్ రూపంలో వస్తున్న రెవెన్యూ దాదాపు కోటి రూపాయల ఆదాయాన్ని జిహెచ్ఎంసి కోల్పోయిందని గుర్తు చేశారు. ఈ 10 కమర్షియల్ షెటర్స్ ను స్వాధీనపరచుకొని జిహెచ్ఎంసికి చెందిన ఆదాయాన్ని, ఆస్తిని కాపాడాలని ఆయన కోరారు. ఇందుకు స్పందించిన జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ ఈ విషయంలో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

## 2026 లోనే కొత్త అక్రిడిటేషన్ కార్డులు..?

### మరో ఆరు నెలల పొడిగింపుకు ప్రభుత్వ నిర్ణయం..?
### ఇప్పటికే నాలుగు సార్లు పొడిగించిన ప్రభుత్వం...




**హైదరాబాద్,జూన్ 09, (తెలంగాణ దిశ):** 2026లోనే కొత్త అక్రిడిటేష న్ కార్డులు మంజూరు చేస్తారా అంటే అవుననే సమాధానం వస్తుంది. ప్రస్తుతం ఉన్న అక్రిడిటేష న్ కార్డులను మరో ఆరు నెలలు పొడిగించే ందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అక్రిడిటేషన్ కార్డుల జారీకి అవసరమైననియమ నిబంధనలను రూపొందించేందుకు ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిన విషయం విధితమే. ఈకమిటీ అక్రిడిటేషన్ల జారీకి అవసరమైన నియమ నిబంధనలను రూపొందించి ప్రభుత్వానికి అందజేసినప్పటికీ ప్రభుత్వం కొత్త అక్రిడి టేషన్ కార్డులను ప్రస్తుతం జారీ చేసే ఆలోచనలో లేదని తెలుస్తుంది. దీంతో అక్రిడిటేషన్ కార్డులను మరో ఆరు నెలల పాటు పొడిగించేందుకు అవసరమైన ఉత్తర్వులను త్వరలో జారీ చేయనున్నట్లు సమాచారం.

## బేకరీ గడ్డలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం




**కుత్బుల్లాపూర్, జూన్ 09, (తెలంగాణ దిశ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ కొలన్ హన్మంత్ రెడ్డి సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కాలనీలో సిసి రోడ్డు పూర్తిగా పాడవడంతో కాలనీవాసులు గత నెల రోజుల క్రితం హన్మంత్ రెడ్డిని సంప్రదించి వారి సమస్యలు విన్నవించారు దీంతో స్పందించిన ఆయన జిహెచ్ఎంసి నిధుల నుంచి రోడ్డు నిర్మాణానికి అవసరమైన రూ. 29 లక్షలు మంజూరు చేయించారు. దీంతో కాలనీ వాసులు హన్మంత్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి. లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ తదితరులు పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ ప్రగతినగర్ లో కబ్జాకు గురైన పార్కు స్థలాన్ని కాపాడాలి

### హైడ్రాకు ఫిర్యాదు చేసిన కాలనీ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్







**హైదరాబాద్, జూన్ 09, (తెలంగాణ దిశ):** మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా దమ్మాయిగూడ మున్సిపాలిటీలోని ప్రగతినగర్ కాలనీలో మూడు వందల కుంటుంబాలున్న కాలనీలో పార్కు స్థలాన్ని కబ్జా చేశారని ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని కాపాడాలని హైడ్రా అధికారులను కోరారు. అదే విధంగా జిల్లాలోని ఆనంద్‌బాగ్ కాలనీలోని స్ట్రీట్ నంబరు 10, 11 లలో రాకపోకలకు వీలు లేకుండా.. ఆ రెండు రహదారులను 2019వ సంవత్సరం నుంచి మూసేశారని, 14ఏళ్లుగా వినియోగించిన రహదారులను మూసేయడంతో తాము వేరే కాలనీల నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తోందని కాలనీవాసులు ఫిర్యాదు చేశారు. దీంతో పాటు నగరంలో నాలాల కబ్జాలపైనా అనేక ఫిర్యాదులు అందాయి. సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 58 ఫిర్యాదులందగా ఇందులో 60శాతానికి పైగా నాలాల కబ్జాలపైనే ఉన్నాయి.నగరంలో ఏ నాలాను పరిగణనలోకి తీసుకున్నా.. వాస్తవ వెడల్పునకు 50 శాతానికి పైగా కబ్జా అయినట్టు పలువురు పేర్కొన్నారు. నాలాలను పూర్తిస్థాయిలో విస్తరించినట్టయితే.. వరదలకు చాలావరకు అడ్డుకట్ట వేయవచ్చునని పలువురు పేర్కొన్నారు. నాలాలు పొంగి ఇళ్లలోకి,అపార్టుమెంట్ల సెల్లార్లలోకి వరద నీరు చేరి విలువైన వస్తువులు కరాబౌతున్నాయని పలువురు వాపోయారు.కార్లు నీట మునగడంతో తూకానికిఅమ్ముకోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడితే కంటిమీద కునుకు లేకుండా గడపాల్సి వస్తోందని.. వరద ముంచెత్తిన తర్వాత మళ్లీ సాధారణ స్థితికి ఇళ్లను తీసుకురావడానికి రోజులు పడుతోందని వాపోయారు. రసూల్‌పురా వద్ద ప్యాట్నీ నాలా మాదిరే.. చికోటి గార్డెన్స్‌తో పాటు.. ప్రకాష్‌నగర్ మెట్రో స్టేషన్ వద్ద నాలా వెడల్పును పెంచాలని పలువురు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాలాలు, చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కుల ఆక్రమణలపై ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను హైడ్రా అదనపు సంచాలకులు వర్ల పాపయ్య పరిశీలించారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలోని దుర్గా ప్రావిన్స్ కాలనీ ప్రతి సంవత్సరం వరదలకు గురౌతోంది. మా ఇళ్ళు, రహదారులు నీటిలో మునిగిపోతాయి. సమీపంలోని అనేక కాలనీల నుండి వర్షపు నీటిని నేరుగా మా వైపు మళ్లించడం ద్వారా మరింత ఇబ్బంది ఏర్పడుతోంది. పిల్లలు, వృద్ధులు రోజుల తరబడి ఇంటి లోపలే చిక్కుకుపోతున్నారు. గత సంవత్సరం రెండుసార్లు సంగారెడ్డి అదనపు కలెక్టర్ కూడా సందర్శించారు. సహజ నీటి మార్గాలు ఉన్న చోట కొత్త భవనాలు వచ్చాయి. ఒకసారి పరిశీలించి వరద నీటి కాలువలు చెరువులకు అనుసంధానమైనట్టు చూడగలరని దుర్గా ప్రావిన్స్ కాలనీ ప్రతినిధులు ఫిర్యాదుచేశారు. లంగర్ హౌస్ చెరువు 38 ఎకరాలు విస్తీర్ణంలో ఉండేది. ఇప్పుడు ఆ చెరువు 24 ఎకరాలకు మిగిలింది. కొందరు చెరువును కబ్జా చేస్తున్నారు. ఇందుకు గాను చెరువు తూములను కూడా ధ్వంసం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రోత్బలంతో చెరువు ఫెన్సింగ్ ను విరగొట్టి అక్రమంగా రోడ్డు నిర్మాణం చేసి చెరువు స్వభావాన్ని పూర్తిగా మార్చేశారు. రాకపోకలు సాగించడమే కాదు.. పార్కింగ్ యార్డుగా మార్చేశారు. ఆక్రమణలను తొలగించి చెరువుకు పూర్వ వైభవం తీసుకువచ్చి.. పూర్తిగా ఆధునికరించాలని కోరారు. మియాపూర్ సర్వే నెం. 39లో మక్త మహబూబ్పేట్ చెరువు కబ్జాకు గురి అవుతోంది. అలాగే మైనింగ్ ల్యాండ్ సర్వే నెం. 44/5 లో వున్న 5ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారు. మైనింగ్ ల్యాండ్‌ను బై నెం. ద్వారా నకిలీ పత్రాలు సృష్టించి 12షెటర్లు వేశారు. 2013లో తహసీల్దార్ నోటీసులు ఇచ్చి కూల్చడం జరిగింది. ఆ భూమి విలువ సుమారుగా 300వందల కోట్ల రూపాయలు. కబ్జా చేసినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని 5 ఎకరాల ప్రభుత్వ భూమిని (మైనంగ్ భూమిని) కాపాడాలని స్థానికులు కోరారు.

## బస్ పాస్ ధరలను పెంచిన ఆర్టీసీ



**హైదరాబాద్, జూన్ 09, (తెలంగాణ దిశ):** బస్ పాస్ ధరలను 20 శా తం పెంచుతూ సోమవారం టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేసింది. సామాన్య ప్రజలతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను కూడా ఆర్టీసీ పెంచింది. ప్రస్తుతం ఉన్నఆర్డినరీ పాస్ ధరను రూ. 1,150 నుండి రూ. 1,400 కు, మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్ ధరను రూ. 1300 నుండి రూ. 1600 కు పెంచింది. అదే విధంగా మెట్రో డీలక్స్ పాస్ ధ రను రూ. 1450 నుండి రూ 1800 కు పెంచింది. పెరిగిన ధరలు సోమవారం నుంచి అమల్లోకి వస్తాయని ఆర్టీసీ యజమాన్యం ప్రకటించింది. ఉచిత బస్సు పథకం వల్ల జరిగే నష్టాన్ని భర్తీ చేయడానికే ప్రభుత్వం ప్రజల మీద భారం వేస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## 26 బిసి కులాల విషయంలో బీసీ కమిషన్ బహిరంగ విచారణ



**హైదరాబాద్, జూన్ 09, (తెలంగాణ దిశ):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించబడిన 26 కులాలను తిరిగి చేర్చుకోవాలని వచ్చిన విజ్ఞప్తులపై తెలంగాణ బీసీ కమిషన్‌లోసోమవారం బహిరంగ విచారణ నిర్వహించారు. బీసీ కమిషన్ ఛైర్మన్ జి. నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్,బాలలక్ష్మి రంగు, మెంబర్ సెక్రెటబాల మాయా దేవి ఐఏఎస్, డిప్యూటి డైరెక్టర్ యు. శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి. సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ జి. లక్ష్మీనారాయణ విచారణలో పాల్గొన్నారు. ఈ బహిరంగ విచారణకు13సంఘాల ప్రతినిధుల బృందాలను కమిషన్ విచారించింది. ఇందులో కళింగ, తూర్పు కాపు కుల సంఘాల వారు కమిషన్‌ముందు హాజరైతమ కులాలను తెలంగాణబీసీజాబితాలో చేర్చాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ బీసీ ఏ కులాల పరిరక్షణ సమితి, తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర సంఘం, కొందరు తెలంగాణ మేధావులు తొలగించిన 26 కులాలను తిరిగి చేర్చుకోవద్దని కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ బహిరంగ విచారణ కమిషన్ కార్యాలయంలో ఈ నెల 10, 11 తేదీలలో కూడా జరుగుతుందని బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు.

## ఘనంగా ఉదయశ్రీ, రావుల శేషగిరి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్,జూన్09,(తెలంగాణ దిశ):**గాజులరామారం కార్పొరేటర్, బిజెపి నాయకులు రావుల శేషగిరిరావు, ఉదయశ్రీ దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు దంపతులను ఘనంగా సన్మానించారు. బిజెపి డివిజనఅధ్యక్షులు సాయినాథ్‌నేత, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా నాయకులు మురళి కృష్ణ,డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, (ఆటోశీను) ఓబిసి మోర్చాఅధ్యక్షులు లక్ష్మణ్, సీనియర్ నాయకులు పాండన్న, గడ్డమీద భరత్ కుమార్, మహేష్,సందీప్,రాకేష్ ముదిరాజ్,జగదీష్ గుప్తా, నరేష్‌గౌడ్, పులి రాజు, మహేందర్, శ్రీరామ్ నగర్‌నవీన్, దేవేందర్ నగర్ నవీన్,శ్రీనివాస్ పటేల్, బండారి శ్రీధర్, మహేందర్ రెడ్డి, చారి, వాసు, జ్యోతి,చెంప శ్రీనాథ్, వినీత్ ముదిరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులకు దరఖాస్తు ఆహ్వానం

**మేడ్చల్ కలెక్టరేట్, జూన్ 09, (తెలంగాణ దిశ) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల జగద్గిరిగుట్ట (శామీర్ పేట) లో 2025–26 సంవత్సరానికి గాను అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఇశ్రత్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో గల బిఎస్ సి–(బి జెడ్ సి, ఎంజెడ్ సి, ఎంఎస్ డిఎస్, ఎంఎస్ సిఎస్, ఏఐఎంఎల్) (బీకాం కంప్యూటర్స్, బిఎ) కోర్సులున్నా యని తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. ఈనెల 23 లోపు అభ్యర్థులు పదవ తరగతి మార్కుల మెమో, ఇంటర్ మార్కులు మెమో, క్యాస్ట్ సర్టిఫికెట్, కుల, ఆదాయ ధ్రువీకరణ, ఆధార్ కార్డు, ఇంటర్ టీసీ, 8 పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో కళాశాలకు వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కళాశాల సిద్దిపేట్ హైవే ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్ ఎదురుగా శామీర్ పేటలో ఉందన్నారు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని చేసుకోవాలని కోరారు.

## సంపాదకీయం

# భాషా విధానం...

దేశంలో భాషా వివాదం రాజకీయ రంగు పులుముకుంది. తమిళనాడులో ఎలాగైనా హిందీ అమలు జరగాల్సిందేనని కేంద్రం భావిస్తోంది. అయితే అందుకు అవకాశం లేదని, హిందీ భాషను అమలు చేసేదేలేదంటూ తమిళనాడు డీఎంకే సర్కార్ కరాకండిగా చెబుతోంది. దీంతో ఎటూ తేల్చుకోలేని అన్నాడీఎంకే సైతం కేంద్రం పెత్తనం ఏమిటనే వాయిస్ వినిపిస్తోంది. అయితే త్రి భాషా వివాదం రగులుతున్న సమయంలో అనూహ్యంగా గుగూల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను ఇందులోకి లాగారు. భాషల రాజకీయ యుద్ధంలోకి పిచాయ్‌ను ఎందుకు తీసుకొచ్చారనేది ఇప్పుడు హాట్ టాఫిక్ గా మారింది. నియోజక వర్గాల పుర్విభజనతో పాటుగా త్రిభాషా విధానంపై తమిళనాడులో గత కొద్ది రోజులుగా వివాదం నడుస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ త్రిభాషా విధానంపై చేసిన వ్యాఖ్యలు ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్ల యింది. పిఠాపురంలో శుక్రవారం జరిగిన పార్టీ ఆవిర్భావసభలో పవ న్ కల్యాణ్ మాట్లాడుతూ తమిళనాడు ప్రభుత్వం హిందీని కేంద్రం రాష్ట్రం పై బలవంతంగా రుద్దుతోందంటూ వ్యతిరేకించడాన్ని తప్పుబట్టారు. దక్షిణాదిపై కేంద్రం హిందీని బలవంతంగారుద్దుతున్నారని మాట్లాడుతున్న ప్పుడు తమిళ సినిమాలను హిందీలోకి డబ్బింగ్ ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలపై డీఎంకే కూడా ఘాటుగా స్పందించింది. భాషా విధానంపై తమిళనాడు వైఖరిని పవన్ తప్పుగా అర్థం చేసుకున్నారని పార్టీ అధికార ప్రతినిధి సయిాద్ హాఫీజుల్లా అన్నారు. వ్యక్తిగతంగా హిందీ, ఇతర భాషలను నేర్చుకోవడాన్ని తాము ఎన్నడూ అడ్డుకోలేదన్నా రు. ఆసక్తి ఉన్న వాళ్లు నేర్చుకోవడం కోసం ఇప్పటికే తమ రాష్ట్రంలో హిందీ ప్రచార సభలను నిర్వహిస్తున్నామన్న ఆయన అయితే కేంద్రప్రభుత్వం మాత్రం ఎన్ఈపీ, పీఎం శ్రీస్కూల్స్ వంటి విధానాలతో రాష్ట్ర ప్రజలపై హిందీ భాషను రుద్దడాన్నే తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. కాగా 1938 నుంచే తమిళనాడులో హిందీని బలవంతంగా రుద్దడాన్ని వ్యతిరేకిస్తున్నా మని, ద్విభాషా విధానాన్నే అమలు చేస్తామని ఇప్పటికే రాష్ట్ర అసెంబ్లీలో చట్టాన్ని కూడా అమలు చేసుకున్నామని మరో సీనియర్ నేత ఎళంగోవన్ అన్నారు. 1968లో బిల్లు ఆమోదం పొందినప్పుడు పవన్ కల్యాణ్ ఇంకా పుట్టి ఉండరని, తమిళ రాజకీయాలపై ఆయనకు అవగాహన లేకపోయి ండొచ్చంటూ కాస్త ఘాటుగా స్పందించారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను సమర్థించే వారు, వ్యతిరేకించేవారు చేసే ప్రకటనలతో ఈ వివాదం మరిం త ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే స్టాలిన్ ప్రభుత్వం ఈ వివాదాన్ని మరింత రాజేసేలాగే కనిపిస్తోంది. బడ్జెట్ ప్రసంగం పాఠంపై రూపీ స్థానంలో తమిళ గుర్తును ఉంచడం తాజా మలుపు. ఈ చర్య ద్వారా స్టాలిన్ ప్రభుత్వం కేంద్రంలోని బీజేపీ నేతలను మరింత రెచ్చగొట్టినట్ల యింది. మరోవైపు నియోజక వర్గా ల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు జరగబోయే అన్యాయం పై ఈ నెల 22న ఏర్పాటు చేసిన సదస్సుకు దక్షిణాదిలోని దాదాపు అన్ని పార్టీలు మద్దతు పలుకుతున్నాయి. ఇప్పటికే తెంగాణ ముఖ్యంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి పూర్తి మద్దతు ప్రకటించగా, ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కూడా మద్దతు తెలిపింది. తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కూడా ఈ సమావేశానికి మద్దతు తెలిపారు. మరోవైపు ప్రతిపక్ష ఇండియా కూటమి భాగస్వామి అయిన డీఎంకే ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి తాము తప్పక హాజరవుతామని కర్నాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కూడా ప్రకటించారు. అన్నిటికి మించి ఒడిశాలో దాదాపు పాతికేళ్ల పాటు అధికారంలో కొనసాగిన, ప్రస్తుతం ప్రతిపక్షంగా ఉన్న బిజూ జనతాదళ్ కూడా ఈ సమావేశానికి హాజరవుతుండడం విశేషం. ఈ సమావేశం ద్వారా స్టాలిన్ మరోసారి ప్రతిపక్షాలను ఒక్కతాటిపైకి తేవడంతో పాటు హిందీ వ్యతిరేక ఆందోళనలతో కలిపి వచ్చే ఏడాది జరగబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాన ప్రచారాస్త్రాలను సిద్ధం చేసుకొంటున్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఒక్క ఏపీ సీఎం, తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం దీనిపై తన వైఖరిని స్పష్ట చేయకపోవడం గమనార్హం. ఎన్డీఏ కూటమి భాగస్వామిగా ఉండడమే అందుకు కారణంగా భావించవచ్చు. ఇంత గొడవ జరుగుతున్నా కేంద్రంలోని బీజేపీ నేతలు సన్నాయి నొక్కులతో సరిపెడుతున్నారే తప్ప ఈ రెండు ప్రధాన అంశాలపై స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వెనుక బీజేపీపెద్దలకు అన్ని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మాదిరిగా తమిళనాడులో కూడా ఏదైనా రహస్య అజెండా ఉందేమోనన్న అనుమానాలు బలపడుతున్నాయి. కేంద్రంపై పోరాటానికి తమిళ పార్టీలు ఎల్లప్పుడు ముందే ఉంటాయి. ముఖ్యంగా భాష విషయంలో అసలే వెనకడుగు వేయకపోగా.. హిందీ భాషను 1968 తమిళనాడులో ప్రవేశ పెట్టాలనుకుంటే అప్పుడు ఓ యుద్ధమే జరిగింది. తాజాగా కేంద్రం త్రి భాషా విధానాన్ని వ్యతిరేస్తూ తమిళనాడు సీఎం స్టాలిన్ కూడా సమానికి సై అంటున్నారు. కానీ తమిళనాడు బీజేపీ చీఫ్ అన్నామలై మాత్రం.. హిందీ ఎందుకు కావాలో తెలుపుతూ సుందర్ పిచాయ్‌కి చెందిన ఓ వీడియోను నెట్టింట పోస్ట్ చేశారు. పాఠశాలలో తాను హిందీని ఎలా నేర్చుకున్నారో అందులో ఆయన చెప్పుకొచ్చారు. తన ఎదుగుదలకు హిందీ కూడా ఓ కారణమని ఆ వీడియోలో చెప్పకనే చెప్పారు. టెక్ దిగ్గజం మూడు భాషలు నేర్చుకోగలిగితే, అదే అవకాశం రాష్ట్రంలోని అన్ని విద్యార్థులకు అందుబాటులో ఉండాలని అన్నామలై అన్నారు. మంత్రుల పిల్లలు, మనవరాళ్ళు పాఠశాలల్లో మూడు భాషలు నేర్చుకోవడానికి అనుమతిస్తూ.. ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులు మాత్రం రెండు భాషలు మాత్రమే నేర్చుకోవాలని బలవంతం చేయడం దారుణమని అన్నామలై ఆరోపించారు. పార్టీని స్థాపించి డీఎంకేను పదేపదే వ్యతిరేకిస్తున్న నటుడు విజయ్ పార్టీ సహా.. తమిళనాడులోని ప్రధాన ప్రతిపక్షం డిఎంకే చిరకాల ప్రత్యర్థి అయిన అన్నాడీఎంకే కూడా డీఎంకే వాదనను బలపరుస్తోంది. తమిళులపై ఉచిత వ్యాఖ్యలు చేశారంటూ పార్లమెంటులో మోషన్ కూడా డీఎంకే దాఖలు చేయడంతో తమిళనాడు మొత్తం ఇపుడు ఇదే అంశంపై బీజేపీకి వ్యతిరేకంగా కౌంటర్ ఇస్తుంది. బీజేపీ మాత్రం ఇప్పటికి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకునే ప్రయత్నం చేయకపోవడంతో ఈ వివాదం ఎక్కడదాకా వెళుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు సైనికుల్లా పనిచేయాలి

## - మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు







**జనగాం,జూన్ 09, (తెలంగాణ దిశ):** కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్ట పరిచేందుకు మహిళలు సైనికుల్లా పనిచేయాలని మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు సూచించారు. సోమవారం జనగామ జిల్లా కేంద్రంలో మహిళా కాంగ్రెస్ జనగాం జిల్లా అధ్యక్షురాలు బి. ఇందిరా ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ జనగామ జిల్లా కార్యవర్గ సమావేశం డిసిసి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి మహిళా కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తొలుత జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా జనగామ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. సమావేశంలో జనగామ జిల్లాకు చెందిన జిల్లా, బ్లాక్, బూత్ కమిటీ అధ్యక్షురాళ్లు, కమిటీ సభ్యులకు నియామక పత్రాలు అందజేశారు. మహిళ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీత రావు మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచేందుకు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సన్నబియ్యం కార్యక్రమం లబ్ధిదారులైన షామీర్ పేట్ గ్రామంలో కె. లక్ష్మీ ఇంట్లో సామూహిక భోజనాలు చేశారు. వారితో మాట్లాడుతూ గతంలో పేద ప్రజలకు సన్నబియ్యం ఏ ప్రభుత్వం ఇవ్వలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజల్లో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తెలంగాణ ప్రభుత్వానికి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన మహిళ నేతలు పాల్గొన్నారు.

# అధ్వానంగా ఎస్సారెస్పీ కాలువలు..?

కరీంనగర్,: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతానికి నేటి నుంచి నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలోని 4.62 లక్షల ఎకరాలకు నీళ్లించేందుకు ప్రాజెక్టు అధికారులు నీటి ప్రణాళిక ఖరారు చేశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో 80.5 టీఎంసీలు అందుబాటులో ఉండగా, అందులో 5 టీఎంసీలు దిగువ ఆయకట్టుకు, 62 టీఎంసీలు ఎగువ ఆయకట్టుకు ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఉమ్మడి జిల్లా పరిధిలోని జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో ఉన్న 3.80 లక్షల ఎకరాలకు బుధవారం నుంచి ఆన్ ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేస్తారు. కరీంనగర్ జిల్లా విషయానికి వస్తే డీ-87 నుంచి డీ- 94 వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీల ద్వారా నీటిని రిలీజ్ చేయనున్నారు. అయితే కాలువల పరిస్థితి చూస్తే మాత్రం మరోలా ఉన్నది. చాలా చోట్ల శిథిలావస్థకు చేరాయి. డ్రాప్టులు కూలి పోయాయి. పూడిక కూరుకుపోయి, చెట్లు,పిచ్చి మొక్కలు పెరిగి, గండ్లు పడిపూర్తిగా అధ్వానంగా మారిపోయాయి. కాలువలకు ఎలాంటి మరమ్మతులు చేయకుండానే నీటిని విడుదల చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. కరీంనగర్ జిల్లా పరిధిలోని డీ-89, డీ-94 కాలువల పరిస్థితి పూర్తిగా అధ్వానంగా మారింది. కరీంనగర్ రూరల్ మండల పరిధిలోని కాలువల్లో ఎక్కడచూసినా పగిలిన డ్రాప్టులు, తెగిన లైనింగ్ కనిపిస్తున్నాయి. నీరు పారకుండా పెద్ద పెద్ద బండరాళ్లు అడ్డంగా ఉన్నాయి. కరీంనగర్ మండలంలోని ఇరుకుల్ల, మొగ్దుంపూర్, ఎలబోతారం గ్రామాల పరిధిలో చూస్తే ఈ కాలువల నుంచి నీళ్లు ఎలా పారుతాయనే సందేహాలు తప్పక వ్యక్తమవుతాయి. డీ-89 కాలువ పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండ లంలోని సాంబయ్యపల్లి, గొల్లపల్లి వరకు వెళ్తుంది. ఈ గ్రామాల్లో సైతం ప్రధాన కాలువ పరిస్థితి అధ్వానంగా ఉన్నది. కాలువలకు పడిన గండ్లు పూడ్చకపోతే కరీంనగర్, సుల్తానాబాద్ మండలాల్లోని చివరి ఆయకట్టుకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదు. డీ-89 ప్రధాన కాలువ పరిధిలోని ఉప కాలువల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఇక డీ-94 ప్రధాన కాలువ ద్వారా కరీంనగర్ మండలంలోని గోపాల్‌పూర్, దుర్శేడ్, చేగుర్తి, బొమ్మకల్ గ్రామాలకు సాగునీరు అందుతున్నది. కొత్తపల్లి మండలం మల్కాపూర్ నుంచి ప్రారంభమయ్యే ఈ కాలువ రేకుర్తి, ఆరెపల్లి, తీగలగుట్టపల్లి, వల్లంపహాడ్ వరకు మున్సిపల్ నిధులతో పూడిక పనులు చేశారు. అక్కడి వరకు బాగానే ఉన్న కాలువ ఆ తర్వాత అధ్వాన పరిస్థితిలో ఉంది. ప్రాజెక్టు ఎగువ ప్రాంతానికి నీళ్లు ఇస్తూనే కాలువల్లో పూడిక తొలగింపు, మరమ్మతు పనులు చేపడతామని ఎస్సారెస్పీ అధికారులు చెబుతున్నారు. నీటిని ఆన్, ఆఫ్ పద్ధతిలో విడుదల చేస్తున్న నేపథ్యంలో ఆఫ్ పద్ధతి అమలులో ఉన్నప్పుడు కాలువల్లో పూడిక తొలగింపు, మరమ్మతులు చేపట్టాలని ఇటీవల పోచంపాడు ప్రాజెక్టును పరిశీలించేందుకు వచ్చిన నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించినట్టు తెలుస్తున్నది. అయితే అందుకు అవసరమైన నిధులు మాత్రం విడుదల చేయనట్టు తెలిసింది. మొత్తం ఏడు తడుల్లో నీళ్లిచ్చే అవకాశం ఉండగా.. మొదటి తడి కింద ఇచ్చిన నీళ్లు ఇలాంటి అధ్వానమైన కాలువ గుండా చివరి ఆయకట్టుకు ఎలా చేరుతాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. యాసంగి పంటలకు నీళ్లిచ్చే ముందు మరమ్మతులు చేపడితే బాగుండేదని, తీరా ఇప్పుడు నీటిని విడుదల చేసిన తర్వాత ఎలా మరమ్మతులు చేస్తారని వాపోతున్నారు. ఎస్సారెస్పీ పరిధిలోని ఎగువ ఆయకట్టుకు 62.88 టీఎంసీల నీటిని వినియోగించుకునేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి



వచ్చింది. ఆన్, ఆఫ్ పద్ధతిలో నీటిని విడుదల చేయనున్నారు. కాలువ దిగువ ప్రాంతంలో ఉన్న డీ-54 నుంచి డీ 94 వరకు విడుదల చేసిన ప్రతి సారి 5,500 క్యూసెక్కులు, ఎగువ ప్రాం తంలో ఉన్న డీ- 5 నుంచి డీ-53 వరకు 3,500 క్యూసెక్కుల నీటిని ఇవ్వనున్నారు. మొదటి సారి డీ- 54 నుంచి డీ-94 వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీలకు నీటిని ఇస్తున్నారు. డీ-54 నుంచి డీ-94 వరకు ఉన్న డిస్ట్రిబ్యూటరీలకు డిసెంబర్ 25 నుంచి జనవరి 2 వరకు మొదటి, జనవరి 9 నుంచి 17 వరకు రెండు, జనవరి 24 నుంచి ఫిబ్రవరి 1 వరకు మూడు, ఫిబ్రవరి 8 నుంచి 16 వరకు నాలుగు, ఫిబ్రవరి 23 నుంచి 3 వరకు ఐదు, మార్చి 10 నుంచి 18 వరకు ఆరు, మార్చి 25 నుంచి 2 ఏప్రిల్ వరకు ఏడు విడుతల్లో సాగు నీరు విడుదల చేయనున్నారు. అలాగే డీ-5 నుంచి డీ -53 వరకు.. జనవరి 2 నుంచి 9 వరకు మొదటి, జనవరి 17 నుంచి 24 వరకు రెండు, మార్చి 3 నుంచి 10 వరకు ఐదు, మార్చి 18 నుంచి 25 వరకు ఆరు, ఏప్రిల్ 2 నుంచి 9 వరకు ఏడు విడుతల్లో నీటిని రిలీజ్ చేయనున్నారు.

# బీసీ వర్గాలకు ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ కావాలె..!



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని సమగ్ర అధ్యయనం ద్వారా నిర్ణయించాలి. అందుకు దేశ సర్వోన్నత న్యాయస్థాన రాజ్యాంగ ధర్మాసనం సూచించిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా పాటించాలి. అందులో భాగంగా ట్రిపుల్ టెస్టులో మొదటిది అయిన 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించాలి. ఆ కమిషన్ నిర్ధారించిన రాజకీయ వెనుకబాటుతనవే అందుకు ప్రామాణికమైన ప్రాతిపదిక. అయితే, ఇప్పుడు తెలంగాణలోని కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ బీసీలను మరోసారి వంచించేందుకు యత్నిస్తున్నది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి 2010లో అప్పటి ప్రధాన న్యాయమూర్తి కె.జి బాలకృష్ణన్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్ కె.కృష్ణమూర్తి కేసులో ఇచ్చిన తుది తీర్పులో స్పష్టంగా సూచించింది. ప్రధానంగా 2021లో మహారాష్ట్రకు చెందిన వికాస్ కిషన్‌రావు గవళీ కేసులో జస్టిస్ ఖాన్విల్కర్ సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు ఇప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించడానికి అన్ని రాష్ట్రాలకు ప్రామాణికం. కర్ణాటకకు చెందిన డాక్టర్ కె.కృష్ణమూర్తి కేసులో జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ నేతృత్వంలోని రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పులోని మార్గదర్శకాలను నిర్దిష్టంగా ట్రిపుల్ టెస్టు రూపంలో జస్టిస్ ఖాన్విల్కర్ ధర్మాసనం సూచించింది. 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్'ను నియమించడం వాటిలో ప్రధానమైనది. దాంతో పాటు ప్రస్తుత స్థితిగతులకు అనుగుణంగా సమాచారాన్ని సేకరించాలి. రాజకీయ వెనుకబాటుతనాన్ని నిర్దిష్టంగా గుర్తించాలి. క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామ పంచాయతీని యూనిట్‌గా తీసుకొని సమగ్ర అధ్యయనం చేయాలి. ఈ మేరకు మార్గదర్శకాల్లోని అంశాలను అన్ని రాష్ట్రాలు తప్పకుండా పాటించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇందులో డెడికేటెడ్ కమిషన్‌ను ప్రత్యేకంగా రాజ్యాంగంలోని 340 అధికరణం కింద నియమించాలి. ఇందుకు భిన్నంగా అప్పటికే అందుబాటులో ఉన్న బీసీ కమిషన్లకు ఈ బాధ్యతలు ఇవ్వడం కుదరదు. ఎందుకంటే, బీసీ కమిషన్లు ప్రత్యేక చట్టం ద్వారా, నిర్దేశిత పని నిమిత్తం నియమించినవి. విద్య, ఉద్యోగాలకు సంబంధించిన బీసీ కులాల జాబితాల రూపకల్పన, అమలులో ఉన్న రిజర్వేషన్ల సమీక్ష, లోపాలను సరిదిద్ది ప్రభుత్వాలకు సిఫారసులు, నివేదికలను సమర్పించడమే బీసీ కమిషన్ల ప్రధాన విధులు. వాటికి పరిమితులుంటాయి. అందువల్ల బీసీ కమిషన్లను 'డెడికేటెడ్ కమిషన్లు'గా నియమించడం చెల్లుబాటు కాదు. 'ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్' ఏర్పాటుకు సంబంధించి సుప్రీం మార్గదర్శకాలు ఈ మేరకు స్పష్టం చేస్తున్నాయి. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించి, రాజకీయ వెనుకబాటుతనాన్ని నిర్ధారించే దిశగా నిశితంగా అధ్యయనం చేయాలన్నది రాజ్యాంగ ధర్మాసనం ప్రధాన ఉద్దేశం. అలా కాకుండా ఆ లక్ష్యాన్ని నీరుగార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరించినప్పుడు.. ఉన్నత న్యాయస్థా నాలు తమ విస్పష్టమైన జోక్యంతో ఈ తప్పును సరిదిద్దుతాయి.

తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం అక్కడి బీసీ కమిషన్‌కు 'డెడికేటెడ్ కమిషన్' బాధ్యతలను అప్పగించగా ఉన్నత న్యాయస్థానం దాన్ని తప్పుబట్టింది. ఆ కమిషన్ నివేదికను కొట్టివేసింది. ఈ క్రమంలోనే జయంత్ కుమార్ భాటియా సారథ్యంలో డెడికేటెడ్ కమిషన్‌ను మహారాష్ట్ర ప్రభుత్వం నియమించాల్సి వచ్చింది. ఆ కమిషన్ నివేదిక ఆధారంగా అక్కడ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సాధ్యపడింది. ఇందుకు సంబంధించి వికాస్ కిషన్‌రావు గవళీ (2021), రాహుల్ రమేష్‌వాగ్ (2022) కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పులను పరిశీలిస్తే.. ఉత్పన్నమైన న్యాయపరమైన సమస్యలు, అనంతరం ఆ రాష్ట్ర ప్రభుత్వ కార్యాచరణపై స్పష్టత వస్తుంది. అంతేకాదు, మధ్యప్రదేశ్, ఒడిశా, ఉత్తరప్రదేశ్, గుజరాత్ తదితర రాష్ట్రాల్లో ఇలాంటి సమస్యే ఉత్పన్నమైంది. ఇలా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు సుప్రీం మార్గదర్శకాలను తు.చ. తప్పకుండా పాటిస్తుండగా.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం బీసీ కమిషన్‌కు 'డెడికేటెడ్ కమిషన్'గా గుర్తింపునిచ్చింది. దేశంలో ఈ అంశంపై ప్రామాణికమైన తీర్పులు అందుబాటులో ఉన్నప్పటికీ, న్యాయ నిపుణులతో సంప్రదింపులు జరపకుండానే ప్రభుత్వం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్టుగా బోధపడుతున్నది. ట్రిపుల్ టెస్ట్ మార్గదర్శకాలను అత్యంత నిశితంగా అధ్యయనం చేయాల్సిన నేపథ్యంలో ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్ నియామకం సుప్రీం మార్గదర్శకాల్లో మొదటిది, అత్యంత కీలకమైనది. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే జరిగే పరిణామాలు ఏమిటన్నది మన కండ్లముందే కనిపిస్తూనే ఉన్నాయి. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొన్న న్యాయపరమైన సమస్యలే అందుకు సజీవ సాక్ష్యాలు. ఈ నేపథ్యంలో సుప్రీం మార్గదర్శకాలకు భిన్నంగా వ్యవహరిస్తున్న మన రాష్ట్రంలో కూడా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు విఘాతం కలిగే అవకాశముంది. సుప్రీం మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర బీసీ కమిషన్‌ను 'డెడికేటెడ్ కమిషన్'గా ప్రభుత్వం గుర్తింపునివ్వడంపై ఇప్పటికే న్యాయ నిపుణులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత బీసీ కమిషన్ ఇచ్చే నివేదిక చెల్లుబాటు అవుతుందో? లేదో? అనే చర్చలు బీసీ వర్గాలను మరింత ఆవేదనకు గురిచేస్తున్నాయి. డెడికేటెడ్ కమిషన్‌గా వ్యవహరిస్తున్న బీసీ కమిషన్ ఈ నెల 28 నుంచి జిల్లాల్లో పర్యటిస్తూ ప్రజాభిప్రాయాన్ని కోరుతున్నది. అయితే, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి కార్యాచరణ చేపట్టబోతున్నదో స్పష్టం చేయకుండానే జిల్లా పర్యటనలు చేపట్టడం విడ్డూరం. కమిషన్ చేసిన కసరత్తు వివరాలను ప్రజల ముందుంచి అభిప్రాయాలను సేకరించడం సముచితంగా ఉంటుంది. రిజర్వేషన్లకు సంబంధించిన అంశాలపై బీసీ కమిషన్ మొదట సాధికారికంగా, పూర్తిగా అవగాహన ఏర్పరచుకోవాల్సి ఉంది. అంశాలవారీగా సామాజికవేత్తలు, విషయ నిపుణులు, కులసంఘాలు, రాజకీయపక్షాలతో సంప్రదించాలి. రిజర్వేషన్ల శాతం నిర్ణయించడానికి తమ కసరత్తు ఏమిటో స్పష్టంగా వివరించాలి. మెథడాలజీ, రాజకీయ వెనుకబాటుతనం నిర్ధారణ, అవలంబించాల్సిన పద్ధతులపై నిర్మాణాత్మకంగా ఇప్పటికే చర్చించి ఉంటే బాగుండేది. మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించడం సబబు కాదు. కమిషన్ కార్యాచరణ అత్యంత శాస్త్రీయంగా, పారదర్శకంగా ఉండాలి. ఇలాంటి కార్యాచరణను పక్కనపెట్టి ప్రజాభిప్రాయ సేకరణకు పర్యటనలు నిర్వహించడం అవగాహనారాహిత్యమే. ఈ అభిప్రాయ సేకరణ వల్ల సమగ్ర సమాచారం అందుబాటులోకి రాదనేది నిర్వివాదం. ఇటీవల తెలంగాణ హైకోర్టు కూడా వికాస్ కిషన్‌రావు గవళీ తీర్పులోని పేరా-13కు అనుగుణంగా మూడు నెలల్లోపు ఈ ప్రక్రియను పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. పేరా-13లో ఉన్న ట్రిపుల్ టెస్టును నిర్దిష్టంగా పాటించాలని సూచించింది. అంటే డెడికేటెడ్ కమిషన్‌ను నియమించి, అన్ని ప్రక్రియలను పూర్తిచేయాలని దానర్థం. ఆ సందర్భంగా హైకోర్టుకు రాష్ట్ర అడ్వకేట్ జనరల్ రాష్ట్ర ప్రభుత్వం తరపున సమ్మతిని తెలియజేశారు. కానీ, అందు కు భిన్నంగా కార్యాచరణ కొనసాగుతున్నది. ఇది ఇప్పటికే తమ రాజకీయ ప్రాతినిధ్యం తగ్గిందని ఆవేదనలో ఉన్న బీసీలకు అన్యాయం చేయడమే. ఈ నేపథ్యంలో నిపుణులు, న్యాయకోవిదుల సూచనలపై రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలి. బీసీలకు న్యాయం చేయాలనుకుంటే, ఇప్పటికైనా జరిగిన తప్పును సరిదిద్దుకోవాలి.

## ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం ప్రారంభం



**కరీంనగర్,తెలంగాణ దిశ:** ఉత్తర తెలంగాణ జిల్లాలో ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ సంతాన సాఫల్య కేంద్రం డాక్టర్ రజిని ఫెర్టిలిటీ సెంటర్ లో శ్రీ లక్ష్మీ మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేకత ప్రతి ఏటా నిర్వహించే ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరాన్ని ఘనంగా ప్రారంభించడం జరిగిందని అందులో భాగంగా భాగంగా ఈ రోజు రెనే గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ అధినేత ప్రో.డాక్టర్ బంగారి స్వామి సతీమణి రజనీ ఫెర్టిలిటీ సెంటర్ చైర్ పర్సన్, సీనియర్ ఇన్ఫెర్టిలిటీ స్పెషలిస్ట్ డా.బంగారు రజిని ప్రియదర్శిని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ సుమారు రెండు లక్షల రూపాయలు వరకు ఖర్చు అయ్యే సంతాన సాఫల్య వైద్యానికి ఈ క్యాంపులో నమోదు చేసుకు దంపతులకు కేవలం ?.1,49,999 లకు మాత్రమే అందించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపు ఈనెల ఒకటవ తేదీ నుండి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, దీనిలో నమోదు చేసుకున్న వారి నుండి లక్కీ డ్రా ద్వారా పది మంది దంపతులను ఎంపిక చేసి వారికి ఉచితంగా %×ఎఫ్%‌ చికిత్సను అందించడం జరుగుతుందని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని భవిష్యత్తులో కూడా ప్రతి ఏడు నిర్వహిస్తామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశ ముఖ్య అతిథి ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ తన తల్లిగారైన కీ.శే.బంగారి లక్ష్మి గారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని దాంట్లో భాగంగా ఉచిత కీలు మార్పిడి వైద్య శిబిరం కూడా వచ్చే ఏప్రిల్ నెలలో ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నతనం లోనే తండ్రిని కోల్పోయిన మా అందరినీ ఉన్నత విద్య వంతుల్ని చేయడంలో మా తల్లిగారి పాత్ర మరువలేనిది అని,మాకు మంచి విలువలతో కూడిన విద్యా బుద్ధులను నేర్పించడం ఆమె చలవే అని అన్నారు. మా జీవితం పూర్తిగా వైద్య సేవకే అంకితమన్నారు వైద్య రంగంలో వచ్చే ప్రతి ఆధునిక మార్పులను తాము ఎప్పటి కప్పుడు గమనిస్తూ పేషెంట్లకు ఎప్పటికప్పుడు తగిన మార్పుల ద్వారా ఆధునిక వైద్య విధానాలు అమలు చేయడంలో ఉత్తర తెలంగాణలోనే రెనే హాస్పిటల్స్ ముందుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, సీనియర్ ఫిజీషియన్ డా.నిఖిల్ లక్ష్మణ్, క్రిటికల్ కేర్ వైద్యులు డా.కృష్ణారెడ్డి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ రావు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధుమేహమా.. మహిళలూ జాగ్రత్త!



మధుమేహం (డయాబెటిక్) ఆడా మగా, పిల్లలు, పెద్దవారు అనే తేడాలేకుండా అందరికీ వస్తోంది. ఇది రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవటం ఎంతైనా మంచిది. వచ్చిన వారు తగ్గించుకోవటానికి అందుబాటులో ఉన్న మార్గాలను అన్వేషించాలి. ఏదైమైనా పురుషులతో పోలిస్తే మహిళలు ఈ వ్యాధి బారిన ఎక్కువగా పడుతున్నారు. నియంత్రణ విషయంలోనూ పురుషులతో పోల్చితే మహిళలే ఎక్కువగా కష్టపడాల్సివస్తుంది. నిరంతర పర్యవేక్షణ కూడా చేయాల్సివస్తోంది. ఎందుకంటే మహిళల్లో షుగర్ అనేది ఓ జీవనశైలి వ్యాధి మాత్రమే కాదు.

దీని కారణంగా ఇతర ప్రమాదకరమైన వ్యాధులు కూడా వస్తుంటాయి. గుండె సంబంధిత ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. పురుషులతో పోలిస్తే షుగర్ కలిగిన మహిళలు నాలుగు రెట్లు గుండె జబ్బులకు లోనయ్యే అవకాశం ఉంది. ఇవే కాకుండా కిడ్నీ వ్యాధులు, ఇతర మానసిక సమస్యలు కూడా మధుమేహం ఉన్న మహిళల్లో అధికంగా ఉంటాయనేది పలు అధ్యాయనాల్లో తేలింది. ఇలాంటి పరిస్థితుల్లో మహిళలు ఈ వ్యాధి పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవటం ఉత్తమం.

**కారణాలేమంటే..:** రక్తంలో షుగర్ కంట్రోల్ లేకపోవటం వల్ల మహిళల్లో ఈస్ట్రోజెన్ హార్మోన్‌కు శరీరం స్పందించే తత్వం తగ్గిపోతుంది. స్త్రీలలో సెక్స్ పట్ల ఆసక్తి సన్నగిల్లుతుంది. ఇన్సులిన్ సెన్సివిటీ కూడా మహిళల్లోనే అధికంగా ఉంటుంది. శరీరంలో శక్తి సమతుల్యత, గ్లూకోజ్ మెటబోలిజం స్త్రీ, పురుషుల్లో విభిన్నంగా ఉంటుంది. అందువల్లనే చాలామంది మహిళలు రక్తంలో వచ్చే ఇబ్బందులే కాకుండా కొన్ని ప్రత్యేకమైన ఆరోగ్య సమస్యలను కూడా ఎదుర్కొంటారు. సాధారణంగా ఇలాంటి వారికి టైప్ 2 డయాబెటిస్ అధికంగా వస్తుంది. 40 ఏళ్లు పైబడిన వారు, అధిక బరువున్నవారు, కుటుంబం లో తల్లిదండ్రులు, లేదా తోబుట్టువులకు షుగర్ ఉన్న వారు, గర్భధారణ సమయంలో, అధికంగా కొలెస్ట్రాల్, పీసీఓఎస్‌తో బాధపడుతున్న వారు, శారీరకంగా చురుకైన జీవనశైలి లేని వారు ఈ వ్యాధి భారినపడుతుంటారు.

**ఇన్ఫెక్షన్ల ముప్పు:** 100 మందిలో 50 మంది మహిళలు తమ జీవితకాలంలో ఎప్పుడో ఒకసారి వెజైనా, యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవాల్సివస్తోంది. రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండటం వల్ల రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవటం, మూత్రాశయంలో మూత్రం పూర్తిగా ఖాళీ కాకపోవటం వల్ల అక్కడ బ్యాక్టీరియా అభివృద్ధి చెందే ప్రమాదం ఉంది. వెజైనా దగ్గర ఈస్ట్ ఇన్ఫెక్షన్ బారిన పడే ప్రమాదం ఉంది.

**పీసీఓడీ, పీసీఓఎస్‌తోనూ సమస్యలే:** మహిళల్లో చాలామంది పీసీఓడీ, పీసీఓఎస్ వంటి సమస్యలతో బాధపడుతున్నారు. వీరిలో 40 శాతం మందికి మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. బీపీ, గుండెజబ్బులు, బ్రెయిన్ హెమరేజ్, గర్భాశయ క్యాన్సర్ వంటి వ్యాధులకు పీసీఓడీతో సంబంధం ఉంది. ప్రపంచంలోనూ, మనదేశంలోనూ ఈ సమస్యలు తీవ్రంగానే ఉన్నాయి. ప్రతి నలుగురిలో ఒక అమ్మాయి ఈ సమస్యతో బాధపడుతున్నట్లుగా గణాంకాలు ఉన్నాయి. తొలినాళ్లలోనే దీనిని గుర్తించటం, తినే ఆహారంలో పీచు ఎక్కువగా ఉండేలా చూసుకోవటం, యోగా, స్విమ్మింగ్ వంటివి వ్యాయామాలు చేయటం, ఒత్తిడిని తగ్గించుకోవటం, బరువు పెరగకుండా చూసుకోవటం ద్వారా ఇలాంటి సమస్యలను నివారించుకోవచ్చు.

**రాకుండా ఉండాలంటే:** %రక్తంలో చక్కెరస్థాయిలను అదుపులో ఉంచుకోవాలి.తగినంత నీటిని తాగాలి.కాటన్ లో దుస్తులు ధరించాలి. మూత్రాన్ని ఆపుకోకుండా జాగ్రత్తపడాలి.గర్భధారణ సమయంలో రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉన్నప్పుడు గర్భధారణ కూడా కష్టమే. ఒకవేళ వచ్చినా తొలి నెలల్లోనే గర్భస్రావం కావటం, పుట్టే పిల్లల్లో లోపాలు, ప్రి-మెచ్యూర్ డెలివరీ, శ్వాస సంబంధిత సమస్యలు ఎదురవుతాయి. ఇలాంటి సమయంలో డాక్టర్ పర్యవేక్షణలో జాగ్రత్తలు పాటించటం ముఖ్యం. సాధారణంగానే మెనోపాజ్‌లో వేడి ఆవిర్లు, మూడ్‌స్వింగ్స్, నిద్రలేమి, ఒత్తిడి, ఆందోళన వంటి ఎన్నో సమస్యలు మహిళలను వేధిస్తుంటాయి. మధుమేహం కారణంగా నెలసరి సమస్యలు, కంటిచూపు తగ్గిపోవటం, కిడ్నీ సమస్యలు వంటివి కూడా మహిళల్లోనే ఎక్కువగా కనిపిస్తాయి.

**ఇబ్బందులు ఇవీ:** మూత్ర సంబంధిత ఇబ్బందులు. రుతుక్రమం దెబ్బతినటం. పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ (పీసీఓఎస్) మధుమేహం లక్షణాలు ప్రతి ముగ్గురిలో ఒకరికి మధుమేహం ఉన్నా తెలియటం లేదు. మొదట్లో పెద్దగా లక్షణాలు కనిపించకపోవటమే దీనికి కారణం. సమస్య పెరిగే కొద్దీ కొన్ని హెచ్చరికలు పొడచూపుతుంటాయి. అతిగా దాహం వేయటం. నోరు ఎండిపోవటం. విపరీతంగా ఆకలి వేయటం. మూత్రం ఎక్కువగా రావటం. అసాధారణ బరువు పెరగటం లేదా తగ్గటం. రక్తంలో గ్లూకోజు పెరిగితే తలనొప్పి, చూపు మసకబారటం, నిస్సత్తువ. తీవ్రమైతే గాయాలు, పుండ్లు త్వరగా మానకపోవటం. తరచూ మూత్రకోశ ఇన్ఫెక్షన్లు గజ్జల్లో దురద పెట్టడం. జననాంగం పొడిబారిపోవటం. లైంగిక కోరికలు తగ్గిపోవటం. ఇవి పాటించటం మేలు. వ్యాయామం చేయటం ద్వారా బరువును అదుపులో ఉంచుకోవాలి. తాజా పండ్లు, కాయగూరలు ఆహారంలో భాగం చేసుకోవాలి. విటమిన్లు, ఖనిజాలు వంటి పోషకాలుండే మొక్కల ఆధారిత ఆహారం మేలు. ఆహారం ఒకేసారి కాకుండా తక్కువమొత్తంలో ఎక్కువసార్లు తీసుకోవాలి. సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు అధికంగా ఉండే ఓట్‌మీల్, తృణధాన్యాలు తినాలి. మంచినీటిని అవసరమైంతస్థాయిలో తీసుకోవాలి. శీతల పానీయాలను మానేయాలి. పీచు ఎక్కువగా ఉండే పండ్లు తీసుకోవాలి.

## పుష్కలంగా నిధులు-పల్లె ప్రగతి చకచకా



**పుట్టపర్తి,తెలంగాణ దిశ:** పుట్టపర్తి మండలం పెడపల్లి ఎస్టీ కాలనీలో రూ.5లక్షలతో నిర్మించిన సీసీ రహదారి కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోంది. మౌలిక వసతుల కల్పనకు పల్లె పండుగ పేరుతో ఉపాధి హామీ నిధులు పెద్దఎత్తున వెచ్చిస్తోంది. గ్రామసభల్లో అవసరమున్న పనులను గుర్తించి వాటికి యుద్ధప్రాతిపదికన ఆమోదముద్ర వేసింది. ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులతో అభివృద్ధి పనులకు ఇది వరకే శంకుస్థాపనలు చేశారు. ఫలితంగా పల్లెల్లో ప్రగతి సందడి నెలకొంది. కోట్ల రూపాయల పనులు చకచకా జరుగుతున్నాయి. గ్రామాల్లోని వీధులు చాలా వరకు సీసీ రోడ్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. సంక్రాంతిలోగా పూర్తి చేసే దిశగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. శ్రీసత్యసాయి జిల్లాలోని 467 పంచాయతీల్లో రూ.119.03 కోట్లతో 1,748 పనులు జరుగుతున్నాయి. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టి పరిశీలిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉపాధి హామీ పథకం పనుల పర్యవేక్షణకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించింది. ఎక్కడైనా నిధులు దుర్వినియోగం చేస్తే బృందం క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. పల్లె పండుగ ద్వారా ఉపాధి నిధులతో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన సీసీ, బీటీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు చేయాలని సూచించారు. నాణ్యత లోపిస్తే బిల్లులు నిలిపివేస్తాం. గ్రామాలను అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని వందశాతం పూర్తి చేస్తాం.

## భూ రీసర్వేలో ప్రచార పిచ్చికి పరాకాష్ఠ




**హిందూపురం,తెలంగాణ దిశ:** భూ రీసర్వే ప్రాజెక్టులో గత వైకాపా ప్రభుత్వం యథేచ్ఛగా సాగించిన ప్రచార పిచ్చి బాగోతంపై రైతుల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తమయ్యాయి. తాతముత్తాతల నుంచి సంక్రమించిన భూమి, కష్టార్జితంతో కొనుగోలు చేసిన భూమి హక్కు పత్రాలపై(పట్టాపాసు పుస్తకం) వైకాపా రంగులు, వైఎస్ఆర్, జగన్ బొమ్మలు వేయడంపై అగ్గిమీద గుగ్గిలం అయ్యారు. ఈ తరహా ప్రచారాన్ని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 3లక్షల భూ హక్కు పత్రాలపై చేసుకోవడం విశేషం. ఇది చాలదంటూ.. భూ సరిహద్దులో (గట్టు) నాటిన రాళ్లపై సైతం 'వైఎస్ఆర్-జగనన్న భూ రక్ష-2020' అంటూ పేర్లు రాయించిన వ్యవహారం తీవ్ర విమర్శల పాలైంది. రెండు జిల్లాల్లో 3.96లక్షల రాళ్లపై పేర్లు వేసుకున్నారు. రాష్ట్రంలో తెదేపా కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టగానే.. భూ రీసర్వే ప్రక్రియను తాత్కాలికంగా ఆపేసిన సంగతి తెలిసిందే. పనిలో పనిగా.. భూహక్కు పత్రాల స్థానంలో పాత పద్ధతిలోనే రాజముద్రతో పట్టాపాసు పుస్తకాలను అందివ్వాలని సంకల్పించారు. ఇదే క్రమంలోనే సరిహద్దు రాళ్లపై ఉన్న పేర్లను తుడిపేసేందుకు ప్రభుత్వ స్థాయిలో తీవ్ర కసరత్తు సాగుతోంది. ఇందుకు ప్రత్యేక టెండర్లను పిలవాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రక్రియ త్వరలోనే అమలు కానుంది. భూ హక్కు పత్రాల స్థానంలో కొత్త పాసుపుస్తకాల వ్యవహారం ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం జరుగుతోంది. ఇదే క్రమంలో రాళ్లపై ఉన్న పేర్లను తొలగించేందుకు తగిన చర్యలు ఉంటాయి. తొలగింపు ప్రక్రియ కోసం టెండర్లు పిలువనున్నారు. ఇది కూడా రాష్ట్ర స్థాయిలోనే కొనసాగుతుంది. ప్రభుత్వం ఆదేశాలను అమలు చేస్తాం.

## సాగునీటి సమస్యకు పరిష్కారం

**సోమందేపల్లి ,తెలంగాణ దిశ:** సోమందేపల్లి ఆయకట్టు రైతుల క'న్నీటి' సమస్య మంత్రి సవిత చొరవతో పరిష్కారం కానుంది. పదేళ్ల తర్వాత త్వరలోనే చెరువు నీరు తమ పొలాలకు చేరుతుండటంతో అక్కడి రైతన్నల్లో సంతోషం వెల్లువిరుస్తోంది. స్థానిక గ్రామ చెరువు నీరు ఆయకట్టు పొలాలకు చేరడానికి హంద్రీనీవాకాలువ తీవ్ర అడ్డంకిగా మారడంతో పదేళ్లుగా రైతులు పంటసాగుకు అనేక కష్టాలు పడ్డారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మంత్రి ఎస్.సవిత ఇటీవల స్వయంగా అక్కడి పరిస్థితిని పరిశీలించారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని హంద్రీనీవా సుజల స్రవంతి ఈఈ శ్రీనివాసులును మంత్రి ఆదేశించారు. ప్రస్తుతం కాలువపై నీటపైపులు ఏర్పాటు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మొత్తం ఆరుచోట్ల చెరువు నీరు మరువల ద్వారా కాలువ అవతల ఉన్న 300 ఎకరాలకు నీటి సరఫరా కోసం పైపుల ఏర్పాటును ఆశాఖ డీఈలు రామసుబ్బయ్య, విజయ భాస్కర్, ఏఈఈలు వంశీకృష్ణ, చౌడప్ప, బాషా తదితరులు పైపులు వేయిస్తున్నారు. తెదేపా హిందూపురం పార్లమెంటు



నియోజక వర్గం కార్యదర్శి చంద్రశేఖర్, పట్టణాధ్యక్షుడు సూరి దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. శ్రమదానం చేస్తున్న పలువురు రైతులతో కలిసి ఈపనుల ప్రగతిని మంత్రి దృష్టికి ఎప్పటికప్పుడు తీసికెళ్తున్నారు. ఆరుచోట్ల 30 నీటి పైపులను పొక్లెయిన్, క్రేన్ ద్వారా కాలువపై ఏర్పాటు చేయిస్తున్నారు. మంత్రిచర్యలతోతమ పొలాల నీటి సమస్య పరిష్కారం కావడంతో అన్నదాతలు తీవ్ర హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కరవు తీరాలి.. ప్రగతి పట్టాలెక్కాలి

**పుట్టపర్తి,తెలంగాణ దిశ:** శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధిని గత వైకాపా ప్రభుత్వం గాలికొదిలేసింది. ఐదేళ్లలో సమస్యలను పట్టించుకోలేదు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసగించింది. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన శ్రీసత్యసాయి జిల్లాలో నేటికీ పాలన పరమైన పక్కా భవనాలు లేవు. రాష్ట్రంలో కొలువుదీరిన కూటమి ప్రభుత్వంపైనే ప్రజలు ఆశలు పెట్టుకున్నారు. జిల్లాకు తొలిసారి వస్తున్న ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈప్రాంతాన్ని ప్రగతి పథంలో నడిపిస్తారని అందరూ ఆశిస్తున్నారు. రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన జిల్లాలో ఉపాధి అవకాశాలు లేక రైతులు, కూలీలు వలసలు వెళుతున్నారు. వాటి నివారణకు హంద్రీనీవా ద్వారా చెరువులు నింపడం, ప్రతి ఎకరాకు సాగు నీరు అందించడం, పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి చూపాల్సిన ఆవశ్యకత ఉంది. జిల్లాలోని అన్ని మండలాలను కరవుగా ప్రకటించాలి. పుట్టపర్తి కేంద్రంగా శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడి మూడేళ్లవుతున్నా ఎక్కడా పక్కా భవనాల ఏర్పాటుకు భూ సేకరణ చేసిన దాఖలాలు లేవు. గత పాలకులు, అధికారులు హామీలు గుప్పించారే తప్ప, ఆచరణ కార్యరూపం దాల్చలేదు. సత్యసాయి ట్రస్టు




సహకారంతో 80 శాతం వరకు సంబంధించిన భవనాల్లో పాలన సాగిస్తున్నారు. ప్రధాన కార్యాలయాలు

ఎక్కడ ఉన్నాయో తెలియక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భూ సేకరణ చేసి పక్కా భవనాల నిర్మాణాలు చేపట్టాలి. జిల్లాలో అన్నదాతలను ప్రకృతి విపత్తులు వెంటాడుతున్నాయి. ఒకసారి అతివృష్టి, మరోసారి అనావృష్టితో రైతులు దిగుబడులను కోల్పోతున్నారు.

## జాతీయ రహదారి.. పనులు సాగవేమీ?

**గుంతకల్లు,తెలంగాణ దిశ:** అధికారులు, గుత్తేదారుల నిర్లక్ష్యంతో గుత్తి-అంకోలా జాతీయ రహదారి నిర్మాణం పనులు ఏళ్లు గడుస్తున్నా పూర్తి కావడం లేదు. పనులు సాగకపోవడంతో ప్రజలు, వాహన చోద%రి%కులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఆయన స్థానంలో అతని కుమారుడితో పనులు చేయించేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. గుత్తి మండలంలోని రజాపురం, శ్రీపురం, గుత్తి గేట్స కాలేజీ, డొనేకల్లు వద్ద వంతెనల నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేశారు. పనులు పడకేయండంతో ప్రజలు నరకాన్ని చూస్తున్నారు. 2016లో గుత్తి నుంచి కర్ణాటక సరిహద్దు అయిన డొనేకల్లు వరకు నాలుగు వరుసలతో సిమెంట్‌రోడ్డు నిర్మాణం పనులు చేపట్టారు. జాతీయ రహదారుల విభాగం ఇంజినీర్లు పనులను పర్యవేక్షిస్తున్నా రు. పనులు సుమారు రెండేళ్ల నుంచి నిలిచిపోయాయి. గుత్తి-అంకోలా జాతీయ రహదారి నిర్మాణానికి ప్రభుత్వం నిధులను సమకూర్చింది. ఆపనులు వేగంగా జరగడం లేదు. నిత్యం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిదులు ఈమార్గం గుండా వెళుతుంటారు. అయినా పనుల పూర్తికి ఎవరూ తగిన శ్రద్ధ చూపడంలేదు. రూ.540 కోట్లతో పనులు



చేపట్టిన హైవే అధికారులు సకాలంలో పూర్తి చేయించలేక పోతున్నారు. గత ఏడాది జూన్ నాటికే గుత్తేదారు సంస్థతో అగ్రిమెంట్ పూర్తయింది. తరువాత అగ్రిమెంట్‌ను తీసుకునేందుకు గుత్తేదారు ముందుకు రాలేకపోతోంది. పనులు చేయించే గుత్తేదారు ఇటీవల మృతి చెందారు.

## యువత నైపుణ్యం వెలికితీత...

**సూళ్లూరుపేట,తెలంగాణ దిశ:** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు.. వారిలోని నైపుణ్యాలను తెలుసుకునేందుకు కూటమి ప్రభుత్వం ఇంటింటా గణన చేపడుతోంది. జిల్లాలో ఈ ప్రక్రియ ప్రారంభమైంది. ఇందులో సచివాలయ సిబ్బంది ఎన్యుమరేటర్లుగా భాగస్వామ్యం కానున్నారు. దీనిపై ముందస్తుగా సచివాలయ సిబ్బందికి పురపాలిక, మండలాల వారీగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. కొన్నిచోట్ల ఇప్పటికే శిక్షణ పూర్తయింది. సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి నైపుణ్య గణన చేపట్టాల్సి ఉంది. ఇందులో 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయసున్న వారి వివరాలను తెలుసుకుని, యాప్‌లో అప్‌లోడ్ చేస్తారు. గణనలో భాగంగా కుటుంబీకుల విద్యార్హతలు, సామాజిక, ఆర్థిక స్థితిగతులు, ప్రస్తుతం ఉపాధి వివరాలు, నైపుణ్యాలు, తదితరాలకు సంబంధించి 25 రకాల ప్రశ్నలకు సమాచారం సేకరిస్తారు. గణనలో ఆయా వ్యక్తుల విద్యార్హతలు, ఉద్యోగ అనుభవం, ఉద్యోగ ఆసక్తి, తదితర వివరాలను నమోదు చేస్తారు. గణన ఎన్యుమరేటర్ తోపాటు ప్రతి పౌరుడు సైతం ప్లేస్టోర్‌కు వెళ్లి, నైపుణ్య యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అందులో వివరాలు నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఆధార్ నంబరు ఆధారంగా వివరాలు నమోదు చేస్తారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. 15 నుంచి 59 ఏళ్లలోపు వారి వివరాలను సేకరిస్తున్నారు.

# ఉపాధిహామీ పథకం అంతా సక్రమమే..!



**తిరుపతి,తెలంగాణ దిశ:** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గత వైకాపా పాలనలో ఇంట్లో ఉన్నా ఎంచక్కా వారి ఖాతాల్లోకి ఉపాధి నిధులు జమయిన దుస్థితి. నేతల ఒత్తిడి తోడు అధికారుల అవినీతితో ప్రజాధనం రూ.కోట్లలో పక్కదారి పట్టింది. సామాజిక తనిఖీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకొనే అధికారులు.. పథకంలో జరిగిన తప్పిదాలు అరకొరగా బయట పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారడం, ప్రజల నుంచి ఫిర్యాదులు అందడం, కూటమి నేతలు గట్టిగా పట్టుబడుతున్న చోటే అవినీతి, అక్రమాలు స్పష్టంగా వెలుగు చూస్తున్నాయి. వారంరోజుల కిందట కేవీబీపురం మండలం కాట్రపల్లి సచివాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో కుమారస్వామి విచారణ చేపట్టారు. వైకాపా మండల కన్వీనర్, వైకాపాఎంపీపీ స్వగ్రామం కావడంతో ఐదేళ్లలోభారీ అవినీతి చోటుచేసుకుందంటూ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలతోపాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలు, 20 సంవత్సరాల కిందట గ్రామం విడిచిపెట్టి వెళ్లినవారు ఉపాధిహామీ పనులు చేసినట్లు చూపించి ఎంచక్కా నిధులు పక్కదోవ పట్టించారు. ఏడాది కిందట ఇక్కడ సామాజిక తనిఖీలు చేపట్టినా వారికి ఈ అవినీతి బాగోతం కనిపించలేదా అంటూ విచారణకు వెళ్లిన అధికారులను స్థానికులు నిలదీశారు. ఇలాంటి ఘటనలు జిల్లాలో మరెన్నో..! కేవీబీపురం మండలం ఓళ్లూరు గ్రామంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తున్న లీలావతి అవకతవకులకు పాల్పడినట్లు స్థానిక సర్పంచి సురేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో ఈనెల 7వ తేదీన ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో కుమారస్వామి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి పీడీకి త్వరలో నివేదిక అందజేయనున్నారు. యర్రావారిపాలెంలో డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ అక్రమాలకే పరాకాష్ఠ. 2023–24లో చేసిన పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు వెల్లడి కావడంతో ఏపీవో ఆశారాణి సహా క్షేత్ర సహాయకులు, కార్యాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ ప్రకటించారు. సామాజిక తనిఖీలు.. మమ.. ఉపాధిహామీ పనుల్లో జరిగిన తప్పిదాలపై నిర్వహించే సామాజిక తనిఖీలుమమ అనిపిస్తుండటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో పలుమండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు ఇదే విషయం స్పష్టం చేస్తున్నాయి. స్థానిక వైకాపా నేతల కనుసన్నల్లో నిధులు పక్కదారి పట్టినట్లు నెలరోజులవ్యవధిలో వచ్చిన ఫిర్యాదులే చెబుతున్నాయి. ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవోవంటి అధికారులు సైతం అయిదేళ్లలో వంతపాడినట్లు స్పష్టమవుతోంది. రికవరీలు ఎంత చూపాలో ముందే నిర్దేశించుకోవడం, ఆవెంటనే చెల్లించడం వంటి చర్యలతో పక్కదోవ పట్టించారు. సామాజిక తనిఖీల్లో ఎక్కడఅవినీతి జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పలు మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నివేదికలు ఇంకా అందలేదు. అవినీతి జరిగినట్లు ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.

# గ్రామ పంచాయతీలకు జవసత్వాలు



**అమలాపురం,తెలంగాణ దిశ:** గ్రామ పంచాయతీల అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి, నిధులను దారి మళ్లించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయించనుండటంతో జవసత్వాలు రానున్నాయి. పంచాయతీల్లో తాగునీటి వనరులకు సంబంధించిన పథకాలు, చెరువులు, పైపులైన్లు, కుళాయిలు ఎక్కడెక్కడ ఎన్ని, ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలన, జియో ట్యాగింగ్ ఇప్పటికే మొదలైంది. గ్రామాల్లో వివిధ రకాల కొళాయి కనెక్షన్లపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ నెల 12 వరకు పల్స్ సర్వే నిర్వహించనున్నారు. నీటి నాణ్యత, పరిశుభ్రత, భూగర్భ జలాలు, నీటి వనరులను పరిశీలించి లబ్ధిదారు పేరిట యాప్‌లో నమోదు చేస్తారు. పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తొమ్మిది అంశాల్లో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. మురుగు కాలువల నిర్వహణ, చెత్త, వ్యర్థాల నిర్మూలన, మురుగు గుంతల పూడ్చివేత, రహదారుల వెంట గడ్డి, తుప్పల తొలగింపు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ వంటివి చేపడతారు. ఎస్‌బీఎం నిధుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన ట్రాక్టర్లు, రిక్షాలు, డస్ట్ బ్లోయర్లు, హైప్రెజర్ క్లీనర్లు, బుష్ కట్టర్లు, ఇన్‌సినరేటర్లు, చెత్త డబ్బాలు ఉన్నాయా, ఏవిధంగా వినియోగిస్తున్నారనే సమాచారం సేకరిస్తారు. ముగ్గు, బ్లీచింగ్ నిల్వలు, వినియోగంపైనా వివరాలు తీసుకుంటారు. ఏదైనా సామగ్రి కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలపైనా ఆరా తీస్తారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తారు. తడి పొడి చెత్తను వేరుచేసేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమిస్తారు. వీరికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు విడుదల చేస్తారు. వెక్టరు బోరన్ యాప్ ద్వారా వ్యాధులకు కారణమైన వాటిపై సర్వే నిర్వహిస్తారు. మురుగు, చెత్తకుప్పలున్న ప్రాంతాలను ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతి శుక్రవారం డ్రైడే రోజు కార్యక్రమం చేపడతారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం డ్రెయిన్లు, తాగునీటి సరఫరాకు వెచ్చించాలి. గతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ట్రెజరీకి వచ్చేవి. ఇప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేస్తే పంచాయతీలకు బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు ప్లాను (జీపీడీపీ) ప్రకారం నిధులు వెచ్చించాలి. అక్టోబరు 2వ తేదీ నాటికి ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తాం. అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి, మిగిలిన వాటితో వర్మీకంపోస్టు తయారు చేస్తాం.

# సహకార సంఘాలకు బకాయిల భారం!




**గుంటూరు,తెలంగాణ దిశ:** గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీ ఎంఎస్), ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్) సేకరిం చాయి. అయితే వైకాపా ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఆయా ఏజెన్సీలకు కమీషన్ చెల్లించకుండా బకాయి పెట్టింది. 2020–21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి రెండూ రైతుల సంక్షేమ కోసం పనిచేసే సంస్థలు కావడంతో బకాయిలు ఆ సంస్థలకు భారంగా మారాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు ఊపందుకోవడంతో ఎరువులకు డిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులను డీసీఎం ఎస్, పీఏసీఎస్‌లు క్షేత్రస్థాయిలో సమకూర్చుతుంటాయి. వీటిలో గరిష్ఠ చిల్లర ధరకు ఎరువులు విక్రయించడంతో బహిరంగ మార్కెట్‌లో ఎరు వుల ధరలు పెరగకుండా కట్టడి జరుగుతోంది. అయితే గత వైకాపా ప్రభుత్వం మూడేళ్లు కమీషన్ సొమ్ము చెల్లించకుండా బకాయి పెట్టడంతో ఎరువుల కంపెనీలకు సొమ్ములు చెల్లించి ఎరువులు తెప్పించుకోవడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభావం ఎరువుల సరఫరాపై పడుతుందని ఆయా సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్దతు ధరకు ధాన్యం సేకరించే క్రమంలో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు సామగ్రి, ఉద్యోగులు, కూలీలను పెట్టి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల సంస్థకు అప్పగించారు. ఇందుకు క్వింటాకు రూ.32 ధాన్యం సేకరణ చేసిన డీఎసీఎంస్, పీఏసీఎస్‌లకు కమీషన్‌గా చెల్లిస్తారు. ఈ సొమ్మును ధాన్యం సేకరణ ఏడాది లేదా తర్వాత సీజన్ నాటికి చెల్లింపులు పూర్తిచేసేవారు. అయితే 2020–21 నుంచి ఇప్పటివరకు గత వైకాపా ప్రభుత్వం కమీషన్ చెల్లించకుండా బకాయిలు పెడుతూ వచ్చింది. డీసీఎంఎస్‌కు రూ.11.50కోట్లు, పీఏసీఎస్‌లకు రూ.2కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఎప్పటికప్పుడు కమీషన్ సొమ్ము చెల్లించాలని కోరుతున్నా స్పందన ఉండటం లేదు. అయితే డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలు ధాన్యం సేకరణ చేసిన ఏడాదే కమీషన్ సొమ్ముకు సంబంధించి ఆదాయపు పన్ను, ఇతర పన్నులు కలిపి సుమారు 27శాతం వరకు చెల్లించారు. ఒకవైపు బకాయిలు రాకపోవడం, మరోవైపు ముందస్తు పన్నులు చెల్లించడంతో రెండు విధాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువుల సీజన్ మొదలైనందున వెంటనే బకాయిలు విడుదల చేస్తే కొంత ఊరట లభిస్తుందని కోరుతున్నారు. వైకాపా ప్రభుత్వం చెల్లించకుండా పోయిన బకాయిలు ఇప్పుడు ఆయా సంస్థలకు శాపంగా మారాయి. రైతుకు మేలు చేస్తామని గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం రైతులకు సేవలు అందించే సంస్థలకు బకాయిలు పెట్టి ఆర్థికంగా ఇబ్బందుల్లో నెట్టేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి సవిత

**గోరంట్ల,తెలంగాణ దిశ:** గోరంట్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో పరిష్కరించాల్సి ఉంది. అన్నింటిపైనా దృష్టి సారించి ఒక్కొక్కటి పూర్తి చేస్తామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు.ఎమ్మెల్యేగా, మంత్రిగా మొదటిసారి గోరంట్ల మండలంలో ఆమెపర్యటించడంతో జనం నీరాజనం పలికారు. మల్లాపల్లిలో ఆపిల్‌పండ్ల గజమాలతో సత్కరించారు. గుమ్మయ్యగారిపల్లి కూడలిలో అంగన్‌వాడీ సిబ్బంది స్వాగతం పలికి మంత్రితో కలిసి కేకు కట్‌చేశారు. కోరేవాండ్లపల్లి ప్రాథమికోన్నత, గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రాతపుస్తకాల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. గౌనివారిపల్లిలో చౌకధరల దుకాణం ప్రారంభించారు. అనంతరం గోరంట్లకు చేరుకుని ఆంజనేయస్వామి కాలనీలో సర్పంచి సరోజబాయి, ఎంపీపీ ప్రమీళ, మాజీ సర్పంచి చంద్రశేఖర్, కార్యదర్శి బాబురావుతో కలిసి సిమెంటు రహదారి, శివాలయం కాలనీలో వెంకటరమణప్ప సొంతనిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారులకు భూమి పూజ చేశారు. పలు కూడళ్లలో ప్రసంగించారు. గోరంట్ల మండల ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైకాపా ప్రగల్భాలను తిప్పికొట్టామన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, మండల నాయకులు ఉత్తమరెడ్డి, బాలకృష్ణచౌదరి, నరేష్, సుబ్రహ్మణ్యం, రఘునాథరెడ్డి, యువశేఖర్, శ్రీనివాసులు, జయచంద్ర, అజ్మతుల్లా, ఉమర్‌ఖాన్, శ్రీధర్, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలు ఇలా.. పారిశుధ్యమెలా?



పెద్దతిప్పసముద్రం :పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోయి పరిశుభ్రత ప్రశ్నార్థకం గా మారింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా తయారై పారిశుధ్యమెరుగునకు పెనుసవాలుగా నిలి చింది. గ్రామాల్లో పడిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి సంపదను సృష్టించే విదానాన్ని 2014–19 సంవత్సరాల మధ్యకా లంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పటిష్టంగా అమలు చేసింది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా పంచా యతీలకు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మాణాలు చేపట్టి వాటి నిర్వహణల కోసం గ్రీన అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిచే పని చేయించాల్సిన బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించింది. అయితే 2019 సంవత్సరంలో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న డంపింగ్ యార్డులను పట్టించుకోక పోవడంతో డంపింగ్ యార్డులు నిర్వీర్యమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెత్తాచెదారంతోపాటు మురుగు కాలువల్లో సైతం చెత్తతో పేరుకుపోయాయి. కాగా గ్రీన అంబా సిడర్లకు జీతాలు చెల్లించకపోవ డంతో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలు నిరుపయోగంగా మారి పోయాయి. మండల కేంద్రమైన పీటీ ఎంలో ఉన్న డంపింగ్ యార్డు ఉన్నా పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోసి చెత్తకు నిప్పు పెడుతుండడంతో కాలు ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదే విధంగా బూర్లపల్లె గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికి చెత్తను అందులో వేయలేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇకనైనా ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగుపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయా గ్రామా ల్లో ఉన్న డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకుని చెత్తనుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పెద్దమండ్యం గ్రామ పంచాయతీలో చెత్త సేక రణ వాహనం మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మూలనప డింది. వివరాల్లోకి వెలితే గత వైసీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ భారత పథ కం ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద పెద్దమండ్యం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనం కేటాయించారు. ఆ వాహనాన్ని ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అయితే గత ఒకటన్నర ఏడాది క్రితం ఆ వాహనం మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వాహనాన్ని పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం కదలేదని పరిస్థితి లో ఉంది.

# ఏనుగుల సంచారంతో భయాందోళన



వంగర: మండలం లోని వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఏనుగుల గుంపు సంచరించింది. ఈ గుంపులో ఆరు ఏనుగుల తో పాటు చిన్న ఏనుగు పిల్ల కూడా ఉంది. ఈ ఏనుగులు ఆయా గ్రామాల్లోని మొక్కజొన్న, వరి, కూరగాయ పంటలను నేలమట్టం చేశాయి. దీంతో ఆయా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగర మండలంలోగల వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే తరలించేలా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు గ్రామాల్లో ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాటిని మండలం నుంచి తక్షణమే తరలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో కూడా శ్రీహరిపురం, దేవకివాడ, మద్దువలస, మగ్గూరు, సంగాం, ఓనె అగ్రహారం గ్రామాల్లో కూడా పంటలను నాసనం చేశాయని ప్రస్తుతం ఆ పరిస్థితి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోండ్రు ఆదేశించారు. ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# చెత్త వాహనాల్లోనూ నొక్కుడే !

**భీమవరం,తెలంగాణ దిశ:** పట్టణాల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్న వాహనాలు మున్సిపాలిటీవి కావు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఏజన్సీ ద్వారా వాహనాలు కేటాయించింది. మున్సిపాలిటీలకు వాహ నాలతో సంబంధం లేదు. ప్రతినెలా ఏజన్సీకి వాయిదా రూపంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఈ విధానాన్ని అమలు చేశారు. అవే వాహనాలు ఇప్పటికీ మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నారు. గతంలో ప్రజా?ధనాన్ని దుర్వినియోగం చేశారు. చెత్త పన్ను వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసేవారు. అక్కడ నుంచి నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోయేవి. ప్రభుత్వమే ఏజన్సీకి సొమ్ములు చెల్లించేది. ఇలా ప్రతినెలా వాయిదాలు చెల్లించేలా ఏజన్సీతో గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని వెనుక పెద్ద కుంభ కోణమే జరిగిందంటూ ఇప్పుడు కూటమి నేతలు అనుమాని స్తున్నారు. లేదంటే త క్కువ ఖరీదుతో లభ్యమయ్యే వాహనాలకు పెద్ద మొత్తంలో ప్రతినెలా వాయిదాలు చెల్లించడమేమిటని కూటమి ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చెత్తపన్ను వసూళ్లను నిలిపివేసింది. దాంతో వాయిదాలు మొత్తం మున్సి పాలిటీలే చెల్లించే పరిస్థితి నెలకొంది. ప్రతినెలా లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడచిన ఆరు నెలల నుంచి బకాయిలు పేరుకు పోయాయి. భీమవరం మున్సిపాలిటీలోనే రూ. 1.20 కోట్లు బకాయి పడ్డారు.

అంత పెద్దమొత్తంలో చెల్లించేందుకు మున్సి పాలిటీ వద్ద నిధులు లేవు. ఎలా చెల్లిస్తామంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. భీమవరం పురపాలక సంఘమే ఇలా ఆలోచిస్తోందంటే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది.

# ధాన్యంలో దళారుల దందా!



తడ:ఒకప్పుడు నెల్లూరు మొలగొలుకులు ఫేమస్. ఆరు నెలల పాటు రైతు శ్రమించి దిగుబడి చేసే ధాన్యం రకమది. దీనిపై అన్నివర్గాల వారు మక్కువ చూపేవారు. తర్వాత సన్నరకాలకు గిరాకి వచ్చింది. అందులో ముఖ్యమైంది బీపీటీ 5224 (బాపట్ల జిలకర) ధాన్యం. ఈ పంట కేవలం 90 రోజుల నుంచి వంద రోజుల్లోపు రైతు చేతికి వస్తుంది. తినేందుకు తియ్యగా.. తృప్తిగా అనిపించే రకం ధాన్యం. ప్రస్తుతం ఈ రకం ధాన్యం ధర పుట్టి రూ.26,450. ఈ రకానికి మార్కెట్లో గిరాకి ఏర్పడింది. ఇటీవల బీపీటీలను పోలిన ఎన్ఎల్ఆర్ 3449 (నెల్లూరు జిలకర) రకం ధాన్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ధాన్యం 80 రోజుల్లోనే చేతికొస్తుంది. పైగా ఎటువంటి తెగుళ్లకు ఆస్కారం లేకుండా రైతు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుంది. నాణ్యత అంతంత మాత్రమే. రుచి ఉండకపోవడంతో ఎవరూ ఇష్టపడడం లేదు. ధరల్లో సైతం భారీ వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 5224 పుట్టి ధర రూ.14,950గా ఉంది. అంటే బీపీటీ రకాలకు, ఎన్ఎల్ఆర్ 5224 రకం ధాన్యానికి మధ్య వ్యత్యాసం సుమారు రూ.11,500గా ఉంది. ఇదే దళారులకు, మిల్లర్లకు అవకాశంగా మారింది. బీపీటీ, ఎన్ఎల్ఆర్ రకాలు చూసేందుకు ఒకేలా ఉంటాయి. రైతులకు, మిల్లర్లకు తప్ప అందులో వ్యత్యాసం గుర్తించడం కష్టం. దీనికితోడు ఈ రెండు రకాల ధాన్యాలను ఆడించి బియ్యం చేస్తే ఇక ఎవ్వరూ కనిపెట్టలేరు. ఇదే దళారులకు అనుకూలమైంది. రైతుల నుంచి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసే దళారులు, మిల్లర్లు కొన్ని ప్రదేశాల్లో ఈ రెండు రకాల ధాన్యాలను కలబోస్తారు. మూడు వంతుల బీజీటీ రకం ధాన్యంలో ఓ వంతు ఎన్ఎల్ఆర్ రకాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఎన్ఎల్ఆర్ రకానికి కూడా బీపీటీ ధాన్యం ధరనే దళారులు వసూలు చేస్తున్నారు. ఈ దందా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో భారీ ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

# నగరపాలక అధికారులపై 'విజిలెన్స్'!

**తిరుపతి,తెలంగాణ దిశ:** తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ మంత్రి నారాయణ ఆదేశించారు. ఆమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి విభాగపు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజాదర్బార్ (ఆర్టీజీ)లో భాగంగా మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. ఈక్రమంలో మంత్రి నారాయణకు తిరుపతి కార్పొరేషన్లోని అవినీతి అధికారుల గుట్టు విప్పాలని మంత్రి లోకేశ్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నారాయణ నిర్ణయం తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో గుబులు పట్టుకుంది. తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫరబుల్ డెవల్‌పమెట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. రూ.4వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్టు అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో తుడా వేయాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పక్కా ప్రణాళికతో తెరపైకి తీసుకొచ్చి స్థలాలు కోల్పోయిన వారి పేర్లతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. అగ్రికల్చర్, రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధి పొందారు.




వైసీపీ నేతల జేబుల్లోకి దాదాపు రూ.400 కోట్ల వరకు వెళ్లినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగంలో ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలూ ఉన్నాయి. ఇక గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన అధికారులపై కూడా విచారణ జరగనున్నట్టు తెలుస్తోంది.

# ఇవి తాగితే అనారోగ్యం'పాలు'

**రఘునాథపాలెం,తెలంగాణ దిశ:** ఉదయం నిద్ర లేవగానే టీ తాగకపోతే కొంతమందికి పొద్దు గడవదు.. పిల్లలకు పాలు, అన్నంలోకి పెరుగు, మజ్జిగ తయారీకి పాలు నిత్యావసరంగా మారాయి. ఇటువంటి క్షీరాన్ని కొంతమంది ప్రబు ద్ధులు కల్తీ చేస్తున్నారు. గతంలో చిక్కని పాలల్లో కాసిన్ని నీళ్లు కలిపేవారు. ఇప్పుడు ఏకంగా నకిలీ పాలను తయారు చేస్తున్నారు. కొంతమంది విషపూరిత డిటర్జెంట్, యూరియా వంటివి కలుపుతున్నారు. పాల కల్తీపై జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. నమ్మకమైన వ్యక్తుల/సంస్థల నుంచి కొనుగోలు చేయాలని, అనుమానం వస్తే పరీక్షించి చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పాల ఉత్పత్తి తగ్గుతోంది. డిమాండ్ పెరుగుతోంది. దీంతో కొంతమంది కల్తీకి పాల్పడుతున్నారు. అపరిశుభ్రమైన నీరు కలపడంతోపాటు విష రసాయనాలు మిళితం చేస్తున్నారు. కొన్ని రకాల పొడులు, నురగ వచ్చేలా సబ్బు పొడి, తెల్లదనం కోసం యూరియా కలుపుతున్నట్లు గతంలో పోలీసులు గుర్తించారు. కల్తీ పాలను వినియోగిస్తే అనారోగ్యం, దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు కలిపిన పాలు: ఓ చుక్క పాలను నున్నని, ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులుతూ అవి జారిన తలంపై తెల్లని మచ్చ ఏర్పడుతుంది. నీళ్లు కలిసినవి త్వరగా ప్రవహించి, ఎటువంటి మచ్చ జాడ కనిపించదు. పిండి పదార్థాల కల్తీ: పాలలో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపి నప్పుడు నీలి రంగుకు మారితే పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. యూరియా కలిపితే..: టీస్పూను పాలకు అర చెంచా సోయాబీన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియదిప్పి 5 నిమిషాల తరువాత ఆ



పాలలో ఎర్ర లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మారుతుంది. లిట్మస్ పేపర్లు అన్ని మందుల దుకాణాల్లో లభిస్తాయి. డిటర్జెంట్ కల్తీ: 5 మిలీ పాలు, 5 మిలీ నీళ్లు కలిపి బాగా కలియ తిప్పితే నురగ ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు. కృత్రిమ పాలు: చేదు రుచి కలిగి, వేళ్ల మధ్యలో తీసుకొని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది. వేడి చేసినప్పుడు పసుపు రంగుకు మారతాయి. కృత్రిమ పాల తయారీకి నీళ్లు, రంగులు, చౌక నూనెల, క్షార ద్రావణాలు, యూరియా, డిటర్జెంట్లు వాడతారు. పాల కల్తీతో ప్రజారోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుంది. సరైన పోషకాలు అందకపోతే పిల్లల ఎదుగుదల, మానసిక వికాసం జరగదు. పాల కల్తీ నేరం. అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుని కల్తీ వినియోగాన్ని అడ్డుకోవచ్చు

# తెల్లగా మారిన నల్లబెల్లం..
# ఏడు నెలల్లో 3 టన్నుల పట్టివేత



**ఖమ్మం,తెలంగాణ దిశ:** రంగు మార్చిన బెల్లం ముద్దలు గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై నిషేధం ఉంది. ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఆబ్కారీ పోలీసులు. దీంతో తయారీదారులు 'రంగు'మార్చారు. కొత్త ఎత్తులతో అధికారులను ఏమార్చుతున్నారు. అదెలా గంటే..ఖమ్మం జిల్లా సరిహద్దులోని మహబూబాబాద్, భద్రాచలం ఏజెన్సీలో కొన్నాళ్లుగా గుడుంబా తయారవుతోంది. అక్కడకు పలు మార్గాల్లో నల్లబెల్లం అక్రమంగా తరలుతోంది.మరోవైపు ఆబ్కారీ బృందాలు గాలింపు లు కొనసాగుతున్నాయి. బెల్లం ఊటను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు. అ యినా తమ కళ్లుగప్పి నల్ల బెల్లాన్ని ఎలా తరలిస్తున్నారని పోలీసులు అవా క్కవుతున్నారు. లోతుగా పరిశీలిస్తే అసలు రంగు బయటపడింది. అదేమంటే.. ఇల్లెందు సమీపంలో ఇటీవల ఓ వాహనంలో తరలుతున్న 9 టన్నుల బెల్లం కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. చూస్తే పైపైన మొత్తం తాజా తెల్ల బెల్లంలా కనిపించింది. కానీ పగలగొట్టి చూస్తే అంతా నల్లబెల్లమే! దాన్నంతా రసాయనాలు చల్లి రంగు మార్చినట్లు అధికారులు గుర్తించారు. సరకంతా నాలుగు రోజుల తర్వాత మళ్లీ నలుపు రంగులోకి యథాతథ స్థితికి వస్తుందట. ఇదిలా ఉంటే.. రంగు మార్చిన బెల్లాన్ని ఈ ఏడాది జూన్ నుంచి జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 3,018 కిలోలు పట్టుకున్నారు. గుట్టుగా తరలించిన సరకు ఇంతకు ఐదు రెట్లు ఉంటుందని అంచనా. బెల్లం తయారీ కేంద్రాల్లో మిగిలిన వ్యర్థాలు, మగ్గిన పదార్థాలను కిలో రూ.20కి కొనుగోలు చేస్తున్నా రు. దానిపై తెల్లటి రసాయనాలు చల్లి రంగు మార్చుతున్నారు. గుడుంబా తయారీదారులకు కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది. నిల్వలను సైతం కాలం చెల్లిన వాహనాల్లోనే తరలిస్తున్నారు. తనిఖీల బెడద, ధరాభారంతో కొందరు రూటు మార్చారు. గుడుంబాను చక్కెరతో తయారుచేస్తున్నారు. తెలుపుదనం కోసం పటికకు బదులు చైనా నుంచి తప్పించే తెల్లని పొడిని వాడుతున్నారు. ఈస్ట్ సైతం వినియోగిస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో గుడుంబా తయారీని ఎలా కట్టడి చేయాలా? అని ఆబ్కారీ శాఖ తలలుపట్టుకుంటోంది. ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ గణేష్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో పాటు జిల్లా టాస్క్‌ఫోర్స్, స్థానిక స్టేషన్ బృందాలతో కలిసి గుడుంబా తయారీపై నిఘా పెంచాం. బెల్లం రంగు మారుస్తున్న విషయాన్ని పసిగట్టాం. సరకు తరలకుండా ముమ్మర తనిఖీలు కొనసాగిస్తాం' అని చెప్పారు.

# శిథిలావస్థకు రక్షణ గోడలు



**అనంతగిరి,తెలంగాణ దిశ:**ఎత్తయిన కొండలు..పచ్చని చెట్లు.. ఆహ్లాదం కలిగించే ఘాట్‌రోడ్డు ప్రయాణం.. అది ఒకప్పటి మాట.. నేడు పరిస్థితి భిన్నంగా మారింది. ప్రస్తుతం అరకులోయ ఘాట్‌రోడ్డు ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఎక్కడికక్కడ రక్షణ గోడలు శిథిలమై ప్రయాణానికి రక్షణ లేకుండా పోయింది. ఓ హెచ్‌సీ కేబులు ఏర్పాటుకు రోడ్డును ఆనుకుని తవ్విన గోతుల కారణంగా రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఇరువైపులా రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మన్యం అందాలను తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి పర్యాటకులు ఘాట్‌రోడ్డు మార్గంలోనే అరకులోయ చేరుకునేందుకు మొగ్గు చూపుతుంటారు. ఎస్.కోట నుంచి అరకు వరకు 60 కిలోమీటర్లు ఎత్తయిన కొండల నడుమ ఘాట్‌రోడ్డు ప్రయాణం సాగుతుంది. ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారడంతో పర్యాటకులు భయాందోళన చెందుతున్నారు. గతంలో అరకు–విశాఖ ప్రధాన రహదారి ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో ఉండేది. ప్రస్తుతం జాతీయ రహదారుల సంస్థకు పరి?ధిలోకి మారింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో ఉ న్నప్పుడు ఈ రోడ్డు నిర్వహణను కాంట్రాక్టర్‌కు అప్పగించి ఆ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసేవారు. ఆరేళ్ల క్రితం నేషనల్ హైవే సంస్థకు అప్పగించడంతో ఆర్‌అండ్‌బీ శాఖ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు, రక్షణ గోడలు పూర్తిగా అ?ధ్వానంగా తయారయ్యాయి. అనంతగిరి మండలం చిలకలగెడ్డ నుంచి అరకులోయ వరకు ఎనిమిది హెయిర్ పిన్‌బెండ్ ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ఇటీవలే జరిగిన ప్రమాదాలకు రక్షణగోడలు పూర్తిగా పడిపోయాయి. పెద్ద వాహనాలు మలుపుల వద్ద భయం భయంగా ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. తైడ–శివలింగపురం మధ్యలో గల హెయిర్ పిన్‌బెండ్ 1 సమీపంలోని అర కిలోమీటర్ మేర రక్షణ గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయి. డముకు–తైడ మధ్యలో గల 3, 4, 5 హెయిర్ పిన్‌బెండ్ సమీపంలోని రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. హెయిర్ పిన్‌బెండ్ 5 వద్ద ఐరెన్‌వాల్ పూర్తిగా పడిపోయింది. 2021 ఫిబ్రవరి 12వ తేదీ రాత్రి ఘాట్‌రోడ్డు హెయిర్ పిన్‌బెండ్ 5 మలుపు వద్ద ప్రైవేటు బస్సు 70 అడుగుల లోయలో పడిన ఘటనలో నలుగురు మృత్యువాత పడగా, 22 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. హైదరాబాద్ షేక్‌పేటకు చెందిన 25 మంది కుటుంబ సభ్యులు దీనేశ్ ట్రావెల్‌కు చెందిన ప్రైవేటు బస్సులో అరకు అందాలను తిలకించేందుకు వచ్చి, తిరుగూ ప్రయాణంలోని బస్సు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఈ ఘటన జరిగింది. వెనువెంటనే స్పందించిన జాతీయ రహదారులు సంస్థ ఘాట్‌రోడ్డులోని కొంతవరకు రక్షణ చర్యలు చేపట్టింది. రక్షణ గోడలకు సున్నాలు వేసి, మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసింది. అలాగే ప్రమాదకరమైన మలుపుల వద్ద ఐరన్ వాల్స్ ఏర్పాటు చేసింది. అయితే ఇటీవలే జరుగుతున్న ప్రమాదాల్లో ఐరన్ వాల్స్ సైతం పూర్తిగా పడిపోయాయి. జాతీయ రహదారుల సంస్థ స్పందించి ఘాట్‌రోడ్డులోని శిథిలావస్థకు చేరిన రక్షణ గోడలను నిర్మించి, కోతకు గురైన రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

# తహసీల్దార్ పోస్టింగ్‌లకు అడ్డంకి..?!

**పాడేరు,తెలంగాణ దిశ:** ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌అమల్లో ఉండడంతో అల్లూరి జిల్లాలో తహసీల్దార్ల పోస్టింగ్‌కు అడ్డంకిగా మారింది. దీంతో ఈ అంశంపై స్పష్టత ఇవ్వాలని కోరుతూ కలెక్టర్ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. అక్కడి నుంచి వచ్చే ఉత్తర్వుల మేరకు తహసీల్దార్ల పోస్టింగ్‌పై స్పష్టత రానుంది. గత వారం రోజులుగా పోస్టింగ్‌ల కోసం తహసీల్దార్లు ఎదురు చూస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యలలో జిల్లాలోని22మండలాలకు చెందిన తహసీల్దార్లను విజయనగరం, శ్రీకాకు ళం, పార్వతీపురం మన్యం జిల్లాలకు బదిలీ చేశారు. ఎన్నికలు ముగియ దంతో జూలై నెలాఖరులో ఎక్కడి తహసీల్దార్లను అక్కడికి తిరిగి పంపే యాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆయా తహసీల్దార్లకు పోస్టింగ్‌లు ఇచ్చే క్రమంలో స్వల్ప మార్పులు చేస్తూ ప్రభుత్వం మరో ఉత్తర్వును జారీచేసింది. ఎన్నికలకు ముందు పనిచేసిన అసెంబ్లీ స్థానంలో కాకుండా జిల్లా యూనిట్‌గా తీసుకుని వేరే అసెంబ్లీ నియోజక వర్గంలో తహసీల్దార్లకు పోస్టింగ్‌లు ఇవ్వాలని ప్రభుత్వం సూచించింది. వివిధ జిల్లాలో పనిచేసిన తహసీల్దార్లు అక్కడ నుంచి రిలీవయ్యారు. అలాగే ఈ జిల్లాలో పనిచేస్తున్న ఆయా ప్రాంతాలకు చెందిన తహసీల్దార్లు ఇక్కడనుంచి రిలీవ్ అయి ఆయా జిల్లాల్లో విధుల్లో చేరారు.తమ పోస్టింగ్‌ల కోసం వారం నుంచి జిల్లాలోని తహసీల్దార్లు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఈ జిల్లాకు చెందిన తహసీల్దార్లు వారి ఆసక్తిని కనబరచి పలువురు అనకాపల్లి, మరికొంతమంది విశాఖపట్నం జిల్లాలకు పోస్టింగ్‌లు కావాలని కోరారు. విశాఖ జిల్లాలో తహసీల్దార్ల పోస్టింగ్ ప్రక్రియ పూర్తికాగా, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల్లో ఈప్రక్రియను చేపట్టే క్రమంలో సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దీంతో తహసీల్దార్ల పోస్టింగ్‌లకు సంబంధించి ఎటువంటి చర్యలు చేపట్టాలనేది సూచించాలని కోరుతూ కలెక్టర్ దినేశ్‌కుమార్ ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. దానిపై ఎన్నికల కమిషన్ నుంచి వచ్చే సూచనలు అనుసరించి తహసీల్దార్ల పోస్టింగ్‌లపై తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ యంత్రాంగం భావిస్తున్నది. దీంతో జిల్లా కలెక్టర్ మొదలుకుని తహసీల్దార్ వరకు అందరూ ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల కోసం నిరీక్షిస్తున్నారు. వారం రోజులుగా జిల్లాలోని తహసీల్దార్లంతా ఇళ్లకే పరిమితమయ్యారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై
# రోజుకో ట్విస్ట్..!



విశాఖపట్టణం: వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రవేటీకరణపై రోజుకో ట్విస్ట్ వె లువడుతూనే ఉంది. ఇటీవలే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై తమ స్టాండ్ ఏమీ మారలేదు అంటూ కేంద్రం స్పష్టం చేసిన విషయం తెలిసిందే. దీనిపై అక్కడి కార్మిక సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అయితే లేటెస్ట్ గా విశాఖ ఉక్కు పరిశ్రమను బలోపేతం చేసే అంశంపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో కేంద్ర బృందం భేటీ అయింది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర కార్యాచరణ రూపొందిస్తున్నాయని ఏపీ ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు భారత ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వ శాఖ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ముఖ్యమంత్రి నివాసంలో చర్చలు జరిపింది. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం వైజాగ్ స్టీల్ ప్లాంట్ బలోపేతానికి ప్యాకేజీని మంజూరు చేసిన తర్వాత తదనంతర పరిణామాలపైనా, తీసుకోవాల్సిన చర్యలపైనా ప్రధానంగా చర్చ జరిగింది. సమావేశంలో పాల్గొన్న కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ... రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం(ఎస్పీఎఫ్)తో ప్లాంట్‌కు భద్రత కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చినందుకు ఆయన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. మరోవైపు స్టీల్ ప్లాంట్ పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించడం, ప్రస్తుతం పనిచేస్తున్న 2 బ్లాస్ట్ ఫర్నేసులతో పాటు, 3వ ఫర్నేస్‌ను కూడా తిరిగి ప్రారంభించడం వంటి అంశాలను ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి చర్చించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ తో తమ రాష్ట్రానికి భావోద్వేగ అనుబంధం ఉ ందని, దీనిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. స్టీల్ ప్లాంట్ బలోపేతం చేసేందుకు తమ అభ్యర్థనను పరిగణన లోకి తీసుకుని, ఆర్థిక సాయం ప్రకటించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్రానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు.వైజాగ్ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ సమన్వయంతో కలిసిపనిచేయాలని, ఉక్కు కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం తీసుకురావాలని చెప్పారు. ఇందుకు అవసరమైన సాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తూనే ఉంటుందని హామీ ఇచ్చారు.

వైజాగ్ స్టీల్ ప్లాంట్ నిర్వహణ వ్యయం తగ్గించుకోవడంతో సమర్థత, సామర్థ్యం పెంచుకోకపోతే ఆశించిన ఫలితాలు రావని అధికారులతో ముఖ్యమం త్రిఅన్నారని ఆయన కార్యాలయం తెలిపింది.ఈ సమావేశం లోఉక్కు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సందీప్ పౌండ్రిక్,జాయింట్ సెక్రటరీ అభిజిత్ నరేంద్ర, ఎన్ఎండీ సీఎండీ అమితవ ముఖర్జీ,

ఆర్ఐఎన్ఎల్ ఇన్చార్జ్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, మెకాన్ సీఎండీ ఎస్కే వర్మ, ఎంఎస్‌టీసీ లిమిటెడ్ సీఎండీ మనోబేంద్ర ఘోషల్ పాల్గొ న్నారు. కావలసింది కాప్టివ్ మైన్:కార్మిక సంఘాలు వైజాగ్ స్టీల్ ప్లాంట్ను బలోపేతం చేయడం పై ప్రభుత్వాలు ముందుకు రావడం సంతోషమే అయినా వైజాగ్ స్టీల్ ప్లాంట్ బతకాలంటే దానికంటూ ప్రత్యేకమైన గనుల కేటాయింపు జరగాల్సిందేనని వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఉద్యోగ కార్మిక సంఘాలు అంటున్నాయి. ప్యాకేజీలతో తాత్కాలికంగా అప్పులు తీరినా శాశ్వతం గా స్టీల్ ప్లాంట్ లాభాల్లోకి రావాలంటే ముడి ఖనిజ కేటాయింపు మాత్రమే మార్గమని వారు చెబుతున్నారు. ప్రభుత్వాలు కూడా అదే మాట చెబుతున్నాయి. ప్రభుత్వ కార్యాచరణ కూడా ఆ దిశగానే ఉండాలని ఆంధ్ర ప్రజల కోరిక.

# ఎన్నాళ్లీ ఎదురు చూపులు..?

నెల్లూరు: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి పది నెలలు దాటి పోతుంది. త్వరలో ఏడాది పాలన పూర్తి కావస్తుంది. అయినా ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల భర్తీ కొంత వరకే జరిగింది. రెండు విడతలుగా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసినా కూటమిలోని జనసేన, బీజేపీతో పాటు తమ పార్టీ నేతలకు పంచాల్సి రావడంతో అందరికీ అవకాశం ఇవ్వలేకపోయారు. ఇప్పుడు మూడో దఫా జాబితాను విడుదల చేస్తామని సిద్ధంగా ఉండాలంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉగాది నాటికి మూడో విడత నామినేటెడ్ పదవులను భర్తీ చేస్తారని అందరూ భావించారు. కానీ ఉగాది వెళ్లి పోయినా నామినేషన్ పోస్టుల ఊసే లేకపోవడంతో తెలుగు తమ్ముళ్లలో నిరాశ కనపడుతుంది.వచ్చే మహానాడుకు నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు ఉన్నారు. మహానాడుకు ఇంకా రెండు నెలలకు పైగానే సమయం ఉంది. గత ఏడాది సెప్టంబరులో తొలి జాబితాను చంద్రబాబు విడుదల చేశారు. మొత్తం ఇరవై కా ర్పొరేషన్లను నాడు భర్తీ చేశారు. దాదాపు తొంభయి తొమ్మిది మందికి పదవులు లభించాయి. రెండో విడత నామినేటెడ్ పోస్టులను గత ఏడాది నవంబరులో భర్తీ చేశారు. 59 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. గత ఎన్నికల్లో సీట్లను త్యాగం చేసిన వారితో పాటు పార్టీ కోసం శ్రమించిన వారికి పదవులను ఇస్తామని చంద్రబాబు పదే పదే చెబుతున్నారు. ఇందుకోసం ఎమ్మెల్యేల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుం టానని,వారి నుంచి పూర్తి స్థాయిలో పేర్లు అందలేదని కూడా చంద్ర బాబు చెప్పారు.తాజాగా మూడో విడతగా ఏఎంసీ ఛైర్మన్ లతో పాటు మార్కెట్ కమిటీలతో పాటు దేవాదాయాలకు చెందిన కమిటీలను కూడా భర్తీ చేస్తామని చంద్రబాబు చెప్పారు. దీనిపై తమ్ముళ్లు ఆశలు పెట్టుకున్నారు. ఏడాది చూస్తుండగానే గడచిపోయిందని,

ఇప్పటి వరకూ తమకు గుర్తింపు లభించలేదని వారు అంటున్నారు. కొన్ని రోజులుగా చంద్రబాబు నియోజకవర్గాల నుంచి నివేదికలను తెప్పించుకుని ఆయన కసరత్తు చేస్తున్నారు. మూడో విడత కూడా పూర్తిగా భర్తీ చేసే అవకాశం కనిపించడం లేదు. కొన్ని ఖాళీలుగా ఉ ంచి అసంతృప్త నేతలకు ఇవ్వాలని చంద్రబాబు భావిస్తున్నారు.

నామినేటెడ్ పోస్టులకు అరవై వేల పైచిలుకు దరఖాస్తులు రావడంతో వాటిని వడపోత పట్టేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారు.చిన్నదైనా, పెద్దదైనా నామినేటెడ్ పోస్టులకు ఎంపిక చేస్తే దాని బాధ్యతలను చేపట్టాలని చంద్రబాబు ముందుగానే నేతలకు సంకేతాలు పంపారు. టిక్కెట్లు కోల్పోయిన వారితో పాటు పార్టీకి కష్టకాలంలో పనిచేసిన వారికి మాత్రమే నామినేటెడ్ పోస్టులను గుర్తించి భర్తీ చేయాలన్న ని ర్ణయంతో పార్టీ అధినేత చంద్రబాబు ఉన్నారు. అయితే ఇందులో కూడా బీజేపీ, జనసేనలకు కొన్ని కేటాయింపులు జరపాల్సి రావడంతో పాటు సామాజికవర్గాల వారీగా నియామకాలు చేపట్ట వలసి ఉం డటంతో కసరత్తు సుదీర్ఘంగా సాగుతుంది.

# అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి

కరీంనగర్ : నగరంలోని అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని కట్టడాలపై నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాల మేరకు వారంరోజుల్లో ఆరు అక్రమ కట్టడాలు, అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేశారు. గౌతమ్‌రావు అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు, కోర్టు ఆదేశాలతో మంకమ్మతోటలో నగరపాలక సంస్థ ఇచ్చిన అనుమతికి మించి నిర్మించిన సెకండ్ ఫ్లోర్, ఆపై నిర్మించిన పెంట్‌హౌస్ను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి డిప్యూటీ సిటీ ప్లానర్ భానుచందర్ మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్లను, భవనాలను, వాణిజ్య సముదాయాలను నిర్మించుకునేందుకు బల్దియా నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవా లన్నారు. అనుమతిలేకుండా, అనుమతికి మించి, అక్రమ కట్టడాలను చేస్తే మున్సిపల్ చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇన్‌చార్జి కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆదేశాలతో వారం రోజుల్లో ఆరు కట్టడాలను కూల్చివేశామని, అక్రమ కట్టడాలు, అనుమతిలేని భవనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. మంకమ్మతోటలో ఒకరు జీ౦1 భవన నిర్మాణానికి అనుమతి తీసుకొని, రెండంతస్తుల తోపాటు పెంట్‌హౌస్‌ను నిర్మించుకున్నారన్నారు. దీనిపై స్థానికుడు గౌతమ్‌రావు నగరపాలక సంస్థలో ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టును



ఆశ్రయించారని చెప్పారు. కోర్టు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలించి ఇచ్చిన ఆదేశాల మేరకు సంబంధిత ఇంటి యజమానికి నోటీసులను జారీ చేశామని తెలిపారు.మున్సిపల్ కమిషనర్ సూచనలతో టీపీవో శ్రీహరి,టీపీఎస్ రాజ్‌కుమార్,నవీన్‌తో కలిసి అక్రమ నిర్మాణాన్ని కూ ల్చివేసినట్లు చెప్పారు. భవ నాలు, ఇళ్ల నిర్మాణాలకు నగరపాలక సంస్థ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, నిబంధనలను పాటిస్తూ ఇళ్ల నిర్మాణాలు చేపట్టి నగర అభివృద్ధికి సహకరించాలని డీసీపీ కోరారు. లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని, ఇలాంటి మరిన్ని కట్టడాలు మరిన్ని ఉన్నాయని తమ దృష్టికి వచ్చిందని, నోటీసులు జారీ చేసి వాటిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# దేవాదాయ శాఖలో బదిలీలు?

**వేములవాడ,తెలంగాణ దిశ:** దేవాదాయ, ధర్మాధాయ శాఖలో బదిలీలు చేస్తూ రాష్ట్ర దేవాదాయ కమిషనర్ కార్యాలయం నుంచి బుధవారం రాత్రి ఉత్వర్వులు ఇచ్చారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అసిస్టెంట్ కమిషనరేట్ పరిధిలో అసిస్టెంట్ కమిషనర్‌తోపాటు జగిత్యాల జిల్లా కొండగట్టు ఆలయానికి డిప్యూటీ కమిషనర్ స్థాయి అధికారిని నియమిం చారు. అలాగే జిల్లాలోని పలు ఆలయాల ఈవోలను సైతం బదిలీ చేశారు. కరీంనగర్ అస్టిసెంట్ కమిషనర్, కొండగట్టు ఇన్‌చార్జి ఈవోగా ఉన్న ఆకునూరి చంద్రశేఖర్‌ను మెదక్ అసిస్టెంట్ కమిషనర్‌గా బదిలీ చేశారు. అలాగే హైదరాబాద్ ఎండోమెంట్ కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ కమిషనర్ ఎం రామకృష్ణారావును కొండగట్టు ఆలయ ఈవోగా నియమించారు. గ్రేడ్–1 ఈవోగా ఉండి ఇల్లందకుంట సీతారామచంద్రస్వా మి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న కే సుధాకర్‌ను కరీంనగర్‌లోని మార్కెట్ రోడ్డు వేంకటేశ్వర స్వామి ఆలయానికి బదిలీ చేశారు. కరీంనగ ర్‌లోని హనుమాన్ సంతోషి మాత ఆలయఈవోగా ఉన్న నాగుల అనిల్ కుమార్‌ను తిమ్మాపూర్ మండల ం నల్లగొండ సీతారామలక్ష్మి నరసింహస్వా



మి ఆలయానికి బదిలీ చేశారు. సాయిబాబా దేవాలయం ఈవో ఏ మారుతిని మానకొండూర్ మండలం గట్టుదుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ఈవోగా నియమించారు. కరీంనగర్ మంకమ్మతోట వేంకటేశ్వరస్వామి ఆలయంలో గ్రేడ్–3ఈవోగా ఉన్న నాగారపు శ్రీనివాస్‌ను గ్రేడ్–2 ఈవోగా పదోన్నతి కల్పిస్తూ కరీంనగర్ జ్యోతినగర్ లోని హనుమాన్ సంతోషి మాత ఆలయానికి కేటాయించారు.

# శిరస్త్రాణ ధారణ.. ప్రాణాలకు రక్షణ

**ధర్మవరం,తెలంగాణ దిశ:** రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాలు కావడంతో అనేక మంది మృత్యువాత పడుతున్నారు. శిరస్త్రాణం ధరిస్తే ప్రాణాపాయం తప్పుతుందని తెలిసినా ద్విచక్ర వాహనదారులు పట్టించుకోవడంలేదు. హెల్మెట్ ధరించడం పక్కాగా అమలు చేయాలని ఉన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయడంతో న్యాయమూర్తులు, న్యాయవాదులు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీలు, సదస్సులు నిర్వహిస్తున్నారు. అయినా ద్విచక్ర వాహనదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. ధర్మవరం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు ద్విచక్ర వాహన ప్రమాద కేసులు 30 నమోదయ్యాయి. 21 మంది మృతి చెందారు. 24 మంది గాయపడ్డారు. మృతుల్లో ఎక్కువ మంది 30 నుంచి 40 ఏళ్లలోపు వయసు వారే ఉన్నారు. మృతి చెందిన వారిలో ఏ ఒక్కరు కూడా శిరస్త్రాణం ధరించలేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం నియోజకవర్గంలో42వజాతీయ రహదారి బత్తలపల్లి మండలం ఎర్రాయపల్లి నుంచి ముదిగుబ్బ మండలం మలకవేముల క్రాస్ వరకు 50.2 కిలోమీటర్లు విస్తరించి ఉంది. దీనిపై నిత్యం వందలాది అన్ని రకాల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. బత్తలపల్లి నుంచి ధర్మవరం, ధర్మవరం నుంచి పుట్టపర్తి వెళ్లే రహదారుల్లోనూ పెద్ద ఎత్తున వాహన సంచారం ఉంది. ఈ రెండు మార్గాల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తలభాగంలో గాయపడిన వారు మృత్యువాత పడ్డారు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణనష్టం ఉండేది కాదనే అభిప్రాయం పోలీసు అధికారులు చెబుతున్నారు. మచ్చుకు కొన్ని ఘటనలు.. చెన్నై నుంచి ధర్మవరానికి ద్విచక్రవాహనంపై



వస్తున్న బీటెక్ విద్యార్థి బత్తలపల్లి మండలం నల్లబోయినపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మూడు నెలల కిందట మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే ప్రాణాలు దక్కేవని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. ముదిగుబ్బ మండలం సంకేపల్లి క్రాస్ వద్ద ద్విచక్రవాహనంలో వెళుతున్న చికెన్ సెంటర్ నిర్వాహకుడిని కారు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలు తగిలి మృతి చెందాడు. శిరస్త్రాణం ధరించి ఉంటే తలకు దెబ్బ తగలకుండా ఉండేదని పోలీసులు పేర్కొంటున్నారు. ధర్మవరం మండలం చిగిచెర్ల వద్ద మూడు నెలల క్రితం జరిగిన రెండు రోడ్డు ప్రమాదాల్లోనూ యువకులు వేగంతో వెళ్లి వాహనాన్ని అదుపు చేయలేక ప్రమాదం బారిన పడి ఇద్దరు మృతి చెందారు.

# తుడా పాపం.. చెరువుకు శాపం

**తిరుపతి,తెలంగాణ దిశ:**వైకాపా పాలనలో జలవనరులు చెల్లా చెదురయ్యాయి. చెరువులను రక్షించాల్సిన అధికారులే భక్షించారు. తిరుచానూరు పెద్దచెరువు శిల్పారామానికి వెళ్లే దారి పక్కనే ఉండటంతో నిబంధనలు తుంగలో తొక్కి ఆక్రమించారు. నాటి అధికారులు, నాయకులు చేసిన తప్పులకు చెరువు సమీపంలో నివాసం ఉంటున్న వేలాదిమంది ప్రజలు నిత్యం భయం గుప్పిట్లో జీవించాల్సిన దుస్థితి నెలకొంది. రాత్రుళ్లు ఎప్పుడు చెరువు నిండి ఇళ్లలోకి వరద వస్తుందోనన్న భయం స్థానికులను వెంటాడుతోంది. తిరుచానూరు పెద్ద చెరువు సర్వే నం. 234లో దాదాపు వంద ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా కొంత ఆక్రమణకు గురికాగా మిగిలిన 90 ఎకరాల్లో నిత్యం నీటి నిల్వలు ఉండేవి. ఏడాది కిందట చెరువుపై వైకాపా నాయకుల దృష్టి మళ్లింది. ఎలాగైనా దక్కించుకోవాలని వైకాపా ముఖ్యనేత పక్కా ప్రణాళిక రూపొందించారు. అందుకు అనుగుణంగా ప్రైవేటు వ్యక్తులకు రిసార్ట్ పేరుతో దాదాపు పది ఎకరాలకు పైగా చెరువును తుడా సహకారంతో అప్పగించారు. తదనంతరం చెరువును తుడా సొంత నిధులతోనే పూడ్చివేయడం గమనార్హం. చెరువులో నీటినిల్వ శాతం తగ్గిపోవడంతో మోస్తారు వర్షాలకే పక్కనే ఉన్న జనవాసాల్లోకి వరదనీరు చేరుతోంది. చెరువు పూడ్చివేత సమయంలో స్థానికులు, తుడా అధికారులు పదేపదే విన్నవించినా కనీసం స్పందించిన పాపాన పోలేదు. చెరువును పూడ్చేయడంతో పాటు



చెరువులోకి వర్షం నీరు చేరే కాలువ మార్గాలను దారి మళ్లించారు. ఫలితంగా చిన్నపాటి వర్షం పడితేచాలు తిరుచానూరు వ్యవసాయ మార్కెట్ యార్డు రహదారులు, నివాస గృహాలు, మహిళా ప్రాంగణం, శ్రీనివాసపురం, పద్మావతిపురం వెనుక భాగం, తిరుచానూరు పంచాయతీ పరిధిలోని వర్షవిశ్వనాథ నగర్ తదితర ప్రాంతాల్లోకి చెరువు నీరు మళ్లుతోంది. భారీ వర్షాలు పడితే చాలు ఆయా కాలనీలు రోజులతరబడి చెరువును తలపిస్తున్నారు. చెరువును ఎండబెట్టేందుకు తుడా అధికారులు వేసిన ప్లాన్ ప్రజల పాలిటశాపంగా మారింది. మరోవైపు చెరువు నిండితే చాలు గుర్తుతెలియని వ్యక్తులు తరచూ గండిగొట్టి నీరు నిల్వలేకుండా చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇటీవల ఇదే పరిస్థితి ఎదురైంది.

# కృష్ణమ్మపైనే ఆశలు..!



అమరావతి: గతేడాది కూడా సాగర్ కాలువల కింద పంటలకు నీటి విడుదల లేకపోవడంతో మిర్చి, ప్రత్తి పంటలు కాపాడుకోవడానికి రైతులు అష్టకష్టాలు పడ్డారు. ప్రధానంగా మిర్చి పంట సాగుకు ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెడతారు. ప్రధాన వాణిజ్య పంట కావడంతో కాలువలకు నీటి విడుదలపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుకు సన్నద్ధం కానున్నారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడి కృష్ణానదికి వరదలు వస్తే జలాశయాలకు నీరు చేరుతుంది. ఎగువన ఉన్న జలాశయాలు ఇంకా గరిష్ఠ నీటి మట్టానికి చేరుకోవడానికి సమయం పడుతుందని జలవనరులశాఖ ఇంజినీర్లు చెబుతున్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు మొదలై ఇప్పుడిప్పుడే ప్రాజెక్టుల్లోకి వరద నీటి ప్రవాహాలు ప్రారంభమయ్యాయి. తుంగభద్ర, ఆల్మట్టి ప్రాజెక్టులకు వరద నీరు వస్తోంది. కొన్నాళ్ల పాటు వరద కొనసాగితే కృష్ణానదిపై రాష్ట్రంలో ఉన్న జలాశయాలకు నీరు చేరే వెసులుబాటు కలుగుతుంది. మనరాష్ట్రంలోని శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు అడుగంటాయి. ఈ ఏడాది ఇంకా ప్రాజెక్టుల్లోకి వరదనీరు రాలేదు. స్థానికంగా వర్షాలు పడుతున్నా సాగునీటిపై స్పష్టత వచ్చిన తర్వాతే సాగుచేయాలని కర్షకులు భావిస్తున్నారు. గోదావరి నదిలో వరదనీటి ప్రవాహం ఉండడంతో పట్టిసీమ ద్వారా నీటిని ఎత్తిపోసి ప్రకాశం బ్యారేజీకి తరలిస్తున్నారు. పట్టిసీమ నుంచి 6వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీకి చేరిన తర్వాత కృష్ణా డెల్టా అవసరాలకు అనుగుణంగా నీటిని విడుదల చేస్తారు. పట్టిసీమ ఉన్నందున కృష్ణా పశ్చిమ డెల్టాలో ప్రస్తుత వర్షాలకు రైతులు వరి విత్తనాలు ఎద పెడుతున్నారు. భూమిలో అవసరమైనంత తేమ ఉన్నందున వెదపద్ధతిలో సాగు ఊపందుకుంది. నాలుగు రోజులుగా కృష్ణాపశ్చిమ డెల్టా రైతులు వరి విత్తనాలు వేస్తున్నారు. అడపాదడపా పడుతున్న వర్షాలకు వరి పెరుగుతుంది. పట్టిసీమ నుంచి నీటి విడుదల మొదలైనందున అవసరమైనప్పుడు నీటి తడులు అందించడానికి వెసులుబాటు కలిగింది. సాగు నీటిపై భరోసా లభించడంతో డెల్టాలో రైతులు వరి సాగు చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు పడితే పులిచింతలకు వరద వచ్చే అవకాశం ఉంది. పులిచింతలలోనూ కొంత నీరు నిల్వ ఉంటే మరింత భరోసాగా డెల్టా రైతులు ముందుకు సాగుతారు.

# ఈ పునాదులకు రెండున్నరేళ్లు

**పెనుమూరు,తెలంగాణ దిశ:** ఇందులో ఇద్దరు ఉపముఖ్యమంత్రులు, ఒక జిల్లా మంత్రి పాల్గొన్నారు. అయినప్పటికీ పనుల్లో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఇదీ పెనుమూరులో నిర్మించ తలపెట్టిన సామాజిక ఆరోగ్య కేంద్రం భవనం పరిస్థితి. భవన నిర్మాణానికి 2022 జనవరి 8న పునాదులు వేశారు. కాని ఇప్పటికీ కనీసం పునాదులు కూడా దాటలేదు. ఫలితం సిబ్బందికి కనీస సౌకర్యాలు లేక వరండాలోనే రోగులకు వైద్యసేవలు అందించాల్సిన దుస్థితి పెనుమూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మూడేళ్ల కిందట వైకాపా ప్రభుత్వ హయాంలో సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్పు చేశారు. ఇందులో 50 పడకలు నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించారు. ఇందుకు రూ.13.05 కోట్లు మంజూరు చేశారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు పనుల్లో వేగం చూపలేదు. ప్రస్తుతం ఆరోగ్య కేంద్రం స్థాయిని పెంచినా అందుకు తగ్గట్టు సౌకర్యాలు మాత్రం అందుబాటులో లేనేలేవు. ప్రస్తుతం ఉన్న ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు లేవు. ఇక్కడ ఐదుగురు వైద్యులు విధులు నిర్వర్తిస్తున్నారు. వీరికి రెండు గదులే ఉండటంతో ఒక్కో గదిలో ముగ్గురు చొప్పున కూర్చొని రోగులను పరీక్షిస్తున్నారు. దీంతో సేవలు అక్రమంగా నిర్వహించలేని పరిస్థితి. ఒక్కోసారి వైద్యులు వరండాలో కూర్చొని రోగులకు సేవలు అందిస్తున్నారు. వైద్యులే కాదు సిబ్బంది కూడా ఆసుపత్రి లోపల వరండాలోనే విధులు నిర్వర్తిస్తున్నారు. దీంతో సిబ్బంది అసౌకర్యానికి గురవుతున్నారు. రోగులు



కూడా ఆసుపత్రి లోపల ఉన్న వరండాలోనే సేవలు పొందుతున్నారు. భవన నిర్మాణం కోసం తెప్పించిన పరికరాలు ఉండటంతో తుప్పు పడుతున్నాయి. పిల్లర్ల నిర్మాణానికి ఇనుప కమ్మీలు తెప్పించారు. ప్రస్తుతం అవి చాలావరకు తుప్పు పట్టి అధ్వానంగా మారాయి. కంకర కూడా పాడవుతోంది. ఇసుకలో పిచ్చిమొక్కలు మొలిచాయి. పిల్లర్లు వేసిన కమ్మీలు దుస్థితికి చేరుతున్నాయి. ప్రస్తుత ప్రజాప్రతినిధులు అయినా పనుల పూర్తికి కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు. పెనుమూరు సామాజిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మాణానికి సంబంధించి బిల్లులు రాలేదు. అందుకే పనులు ఆగిపోయాయి. ప్రస్తుతం బిల్లుల పరిస్థితి ఏమిటన్నది ఇప్పటివరకు తెలియలేదు. పెండింగ్ బిల్లులు రాగానే పనులు ప్రారంభించి పూర్తిచేస్తాం.

# 80 కేసులు ఛేదించి,

## రూ.37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

**ఎం.వి.పి.కాలనీ,తెలంగాణ దిశ:** గత నెలలోజరిగిన చోరీలకు సంబంధించి మెరుగైన రికవరీ సాధించామని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు. పోలీసు సమావేశమందిరంలో నిర్వహించిన రికవరీ మేళాలో జె.సి.పి. ఫకీరప్ప, డి.సి.పి.(క్రైమ్) వెంకటరత్నంతో కలిసి ఆయన మాట్లాడారు. గత నెలలో 99 దొంగతనం కేసులు నమోదు కాగా, రూ.78.60 లక్షల సొత్తు చోరీకి గురైందన్నారు. ఆ సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు. గత నెలలో 99 కేసులు నమోదు కాగా, వాటిలో 66 కేసులు ఛేదించామని, అలానే పాత కేసులు మరో 14 కలిపి మొత్తం 80 కేసులు ఛేదించి 57 మంది నిందితులు, 12 మంది చట్టంతో విభేదించిన బాలలు కలిపి మొత్తం 69 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. వీరి నుంచి రూ.37.12 లక్షల చోరీ సొత్తు స్వాధీనం చేసుకోవటం జరిగిందన్నారు. ఒక దోపిడీ, 3 పగటి దొంగతనాలు, 17 రాత్రి ఇంటి దొంగతనాలు, ఆటో చోరీ, కారు చోరీ, 16 సాధారణ చోరీలు, 9 గొలుసుదొంగతనాలు, 24 మోటారు సైకిళ్ల దొంగతనాలు, 7 వైర్ల దొంగతనాలు, ఒక జేబు దొంగతనం కేసులు ఛేదించటం జరిగిందన్నారు. ఛేదించిన కేసుల్లో 381.93 గ్రాముల బంగారు



ఆభరణాలు, 501.36 గ్రాముల వెండి వస్తువులు, రూ.7.94 లక్షల నగదు, 24 ద్విచక్ర వాహనాలు,ఒక ఆటో,ఒక కారు, 12 ఫోన్లు, కాపర్వైర్లు 135 కిలోలు, అల్యూమినియం వైర్లు 20 కిలోల చొప్పున రూ.37.12 లక్షల విలువైన చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నామన్నారు. దొంగతనాల నియంత్రణలో భాగంగా నగర పరిధిలో జూన్ నెలలో 338 సీసీ కెమెరాలను అమర్చటం జరిగిందని, 120 అవగాహన సమావేశాలు ఏర్పాటు చేసి, నగరవాసులను చైతన్యపరుస్తున్నామన్నారు.

# అరకొర వసతులు.. అవస్థల చదువులు



**కొయ్యలగూడెం,తెలంగాణ దిశ:** బరకంపై కూర్చున్న వీరు కొయ్యలగూడెం మండలం పొంగుటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఆరో తరగతి విద్యార్థులు. ఈ పాఠశాలకు నాడు-నేడు రెండో విడతలో రూ.1.60 కోట్లతో 10 గదులు మంజూరు కాగా ఆ తరువాత వాటిని ఏడుకు కుదించారు. ప్రధాన నిర్మాణాలు పూర్తయినా ఇసుక, సిమెంటు సరఫరా సక్రమంగా లేక గదుల్లో చేయాల్సిన పనులు నిలిచిపోయాయి. అరకొర వసతుల మధ్య ఆ గదుల్లోనే టైల్స్ లేకుండా డెస్కులు వేసి బోధిస్తున్నారు. పక్కనే అసంపూర్తిగా ఉన్న ఆర్బీకే భవన శ్లాబు నిర్మాణం కింద ఆరో తరగతి నిర్వహిస్తున్నారు. శిథిల భవనంలో..మండవల్లి మండలంలో రూ.32.58 కోట్లతో 22 పాఠశాలల్లో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టి రెండున్నరేళ్లయినా ఒక్కటీ పూర్తి కాలేదు. చింతపాడు జడ్పీ ఉన్నత పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. వేరే దారి లేక శిథిల గదుల్లోనే విద్యార్థులు, ఉపాధ్యాయులు బిక్కుబిక్కుమంటూ నెట్టుకొస్తున్నారు. కొయ్యలగూడెం గ్రామీణ, ఉంగుటూరు, జంగారెడ్డిగూడెం, మండవల్లి, న్యూస్‌టుడే: నాడు-నేడు రెండో విడతలో జిల్లాలోని పాఠశాలల్లో చేపట్టిన నిర్మాణాలు ఒక్కటంటే ఒక్కటీ పూర్తి కాలేదు. మంజూరైన అదనపు తరగతి గదులను ఆ తర్వాత కుదించడం, ఎన్నికలకు కొద్ది రోజుల ముందు ఆ సంఖ్యను మరింత తగ్గించడం వంటి చర్యలతో క్షేత్రస్థాయిలో గందరగోళం నెలకొంది. తొలి విడత నిధులు ఖాతాల్లో పడిన చోట్ల పాఠశాలల కమిటీలు ఉత్సాహంగా పనులు మొదలుపెట్టినా, ఆ తర్వాత విధించిన షరతుల చట్రంలో ఇమడలేక కొట్టుమిట్టాడారు. ఉదాహరణకు కొయ్యలగూడెం మండలం కన్నాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.1.28 కోట్లతో తొలుత 11 గదులు మంజూరు కాగా ఆ తర్వాత వాటిని 8కి కుదించారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు నాలుగేసి గదుల కోసం శ్లాబు నిర్మించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో నాలుగు గదులు పూర్తి చేశారు. పైన మరో నాలుగింటి పనులు చేపట్టనున్న తరుణంలో అక్కడితో ఆపేయమంటూ మౌఖిక ఆదేశాలు రావడంతో నిలిచిపోయాయి. ఇదే పరిస్థితి పలు పాఠశాలల్లో నెలకొంది. ఆయా పాఠశాలల ఖాతాల్లో సొమ్ములున్నా అనుమతులు లేకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదన్నది తల్లిదండ్రుల ఆవేదన. ఉంగుటూరు మండలం చేబ్రోలు ఉర్దూ పాఠశాలలో ఒకటి నుంచి ఎనిమిదో తరగతి విద్యార్థులు 101 మంది ఉన్నారు.

ఆరుగురు ఉపాధ్యాయులు బోధిస్తున్నారు. రెండు గదులు మాత్రమే ఉన్నాయి. ఒక గదిలో1,2,3,6, మరో గదిలో 7,8,వరండాలో 4,5 తరగతులు నిర్వహిస్తున్నారు. తెదేపా హయాంలో గాంధీనగర్‌లో రూ.23.70 లక్షలతో మూడు గదుల భవనం నిర్మించినా వసతులు లేక విద్యార్థులను అక్కడికి తరలించలేదు. నాడు-నేడులో అదే భవనానికి 2022లో రూ.31.92 లక్షలు కేటాయించగా రివాల్వింగ్ ఫండ్ రూ.18.90 లక్షలతో పాటు అదనపు తరగతి గది కూడా మంజూరైంది. ప్రధాన నిర్మాణం పూర్తయినా నిధులు లేక మిగిలిన పనులు నిలిచిపోయాయి. దీంతో ఇరుకు గదుల్లోనే విద్యార్థులు కాలం వెళ్లదీస్తున్నారు.

# జాతీయ రహదారి అభివృద్ధికి రూ.1200 కోట్లు

**భీమవరం,తెలంగాణ దిశ:** కృష్ణా జిల్లా పామర్రు నుంచి పశ్చిమగోదావరి జిల్లా దిగమర్రు వరకు విస్తరించి ఉన్న 165వ నంబరు జాతీయ రహదారి అభివృద్ధి దిశగా కీలక ముందడుగు పడింది. ఈ మార్గం ఎక్కడ చూసినా ఇరుకు, గుంతలతో ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉండి, భీమవరం, శృంగవృక్షం ప్రాంతాల్లో పైవంతెనలు నిర్మించేందుకు నిధులు మంజూరై ఏళ్లైంది. ఉండిలో పనులు ప్రారంభించినా మధ్యలో నిలిచిపోయాయి. మరోపక్క వాహనాల రద్దీ పెరుగుతూ వస్తోంది. అయిదేళ్ల కిందట నిత్యం 18 వేల వాహనాలు తిరిగేవి. ప్రస్తుతం ఈ సంఖ్య 22 వేలకు చేరింది. పశ్చిమగోదావరి జిల్లాలో ఆకివీడు సమీపాన మొదలై భీమవరం, వీరవాసరం, పాలకొల్లు మీదుగా దిగమర్రు వరకు దాదాపు 40 కిలోమీటర్ల మేర రహదారి విస్తరించి ఉంది. ఉండి, భీమవరం, శృంగవృక్షం, వీరవాసరం, లంకలకోడేరు ప్రాంతాల్లో వెడల్పు బాగా తక్కువగా ఉంది. ప్రమాదకర మలుపులు ఉండటంతో ప్రయాణం గంటల తరబడి సాగుతూనే ఉంటుంది. తాజాగా ప్రభుత్వం ఈ రోడ్డును నాలుగు వరసలుగా అభివృద్ధి చేసేందుకు రూ.1200 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో విస్తరణ, బైపాస్ రోడ్లు, పలుచోట్ల పైవంతెనలు నిర్మించనున్నారు. భీమవరం పరిధిలో 16 కిలోమీటర్ల మేర భూసేకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ నాగరాణి ఇటీవల నిర్వహించిన సమావేశంలో అధికారులను ఆదేశించారు.

# కానరాని చేప నారు ఉత్పత్తి


ఉంగుటూరు ఉంగుటూరు మండలం బాదంపూడిలోని మత్స్య కేంద్రం చేప నారు ఉత్పత్తి కేంద్రంగా ఉమ్మడి రాష్ట్రంలో పేరుగాంచింది. దీన్ని 1961లో 14.06 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. విశాల ప్రాంగణం, ఉత్పత్తికి అనువైన చెరువులతో జాతీయ, ఆర్అండ్‌బీ రహదారులకు చేరువగా ఉంది. మత్స్య సహకార సంఘాలు, ఆక్వా రైతులకు మార్కెట్ ధర కన్నా తక్కువకు చేప పిల్లలను విక్రయిస్తుండటంతో వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న కేంద్రం నిర్వహణ గాడి తప్పుతోంది. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఏటా జూన్ నెలలో చేప నారు ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం అవుతుంది. ఈసారి జులై మొదటివారం వచ్చినా ప్రక్రియ ప్రారంభం కాలేదు. తొలుత చేప నారు ఉత్పత్తి లక్ష్యం 2 కోట్లుగా ప్రభుత్వం నిర్దేశించింది. అంచలంచెలుగా ఉత్పత్తి లక్ష్యాన్ని పెంచుతూ వచ్చారు. ఈ సంవత్సర లక్ష్యం 20 కోట్లకు చేరింది. ఇక్కడ ఉత్పత్తి చేసిన చేప నారును స్థానిక మత్స్య కేంద్రానికి, తణుకు, నరసాపురం, కొవ్వలి, ఏలూరు, కృష్ణా జిల్లాలోని మోటూరు, పెనమలూరు ప్రభుత్వ చేపల పెంపకం కేంద్రాలకు సరఫరా చేస్తారు. స్థానిక మత్స్య కేంద్రంలో 2 కోట్ల చేప నారు నుంచి 25 లక్షల చేప పిల్లలను ఉత్పత్తి చేస్తారు. వీటిని గోదావరి నది, పోగొండ, జల్లేరు జలాశయాల్లో వదులుతారు. ఆడ, మగ చేపలను 2:3 నిష్పత్తిలో తీసుకుని ఓవాటైడ్ లేదా ఓవాప్రీమ్ ఇంజెక్షన్ చేసి బ్రీడింగ్ పూల్‌లో వేస్తారు. 12 గంటల్లో తల్లి చేపలు గుడ్లు పెడతాయి. మగ చేపలు మిల్ట్ (తెల్లని ద్రవపదార్థం) విడుదల చేస్తాయి. అనంతరం చేపలను బయటకు తీసేస్తారు. గుడ్లు, మిల్ట్ బాహ్య ఫలదీకరణ చెంది 72 గంటల తర్వాత ఈ గుడ్ల నుంచి చేప నారు ఉ



త్పత్తి అవుతుంది. దీన్ని 21 రోజుల పాటు సిమెంట్ తొట్టెల్లో పెంచుతారు. తవుడు, వేరుశనగ పిండి నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని ఆహారంగా వేస్తారు. 15 నుంచి 20 రోజుల్లో అంగుళం సైజు పిల్లలు(ఫ్రై)గా మారతాయి. వీటిని 60 రోజుల పాటు లోతు తక్కువగా ఉన్న చిన్న చిన్న చెరువుల్లోకి వదులుతారు. అ తయారవుతాయి. బాదంపూడి మత్స్య కేంద్రంలో ఒక సహాయ సంచాలకుడు (ఏడీ), ముగ్గురు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు, ఆరుగురు ఫిషర్‌మెన్లు, ఇద్దరు వాచ్‌మెన్లు, ఒక అటెండర్ ఉండాలి. ప్రస్తుతం ఏడీ, ఇద్దరు ఎఫ్‌డీవోలు, ఇద్దరు ఫీల్డ్‌మెన్లు మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరతతో గత ఎనిమిదేళ్లుగా లక్ష్యాలను అధిగమించడం కష్టతరంగా మారింది. దీనిపై ఏడీ బి.నర్సయ్య మాట్లాడుతూ త్వరలోనే చేప నారు ఉత్పత్తి ప్రక్రియను ప్రారంభిస్తామన్నారు. సిబ్బంది కొరతను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తామన్నారు.

# ఐదేళ్ల పాపాలు.. ఇపుడు శాపాలు..!

**అమరావతి,తెలంగాణ దిశ:** వైకాపా పాపాలు రాజధాని రహదారులకు శాపాలుగా మారాయి. అమరావతిలో తెదేపా హయాంలో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రోడ్లు నిర్వహణ, పర్యవేక్షణ లేక ధ్వంసమైపోతున్నాయి. రహదారులను పూర్తిగా విస్మరించడంతో కొన్నిచోట్ల రోడ్లు కోతకు గురై పాడైపోయాయి. ఉద్దండరాయునిపాలెం నుంచి నీరుకొండ మీదుగా నిడమర్రు వరకు నిర్మించిన ఎన్-9 రహదారి అసంపూర్తిగా నిలిచిపోయింది. రహదారి పక్కన ఉన్న కాలువల్లోకి నీరు చేరి క్రమేణా కోతకు గురై విరిగి పడిపోతున్నా పట్టించుకోలేదు. వారుతున్నా అటువైపు చూసిన పాపాన పోలేదు. రాష్ట్ర సచివాల యానికి వెనుక వైపుగా వెళ్లే ఈ రహదారి నుంచి ఎస్ఆర్ఎం, వీఐటీ యూనివర్సిటీలకు నిత్యం వేల సంఖ్యలో విద్యా ర్థులు రాకపోకలు సాగిస్తున్నారు. అటుగా ప్రయాణించేవారు ఇబ్బందు లకు గురవుతున్నారు. రాయపూడి నుంచి



హైకోర్టుకు వెళ్లే మార్గంలో రోడ్డు బీటలు వారి భారీగా నెర్రలిచ్చాయి. కార్ల నుంచి ద్విచక్ర వాహనదారులు ఈ బీటల్లో ఇరుక్కుపోయి నిత్యం ఇబ్బం రులు నిర్మించాలని స్థానికులు, విట్, ఎస్ఆర్ఎం యూనివర్సిటీల విద్యార్థులు కోరుతున్నారు.

# బార్లీ గింజలతో చెప్పలేనన్ని లాభాలు

ఆరోగ్యంగా ఉండేందుకు అందరూ రకరకాల మార్గాలను అనుసరిస్తున్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం తినడంతోపాటు రోజూ యోగా లేదా వ్యాయామం చేయడం, వేళకు నిద్రపోవడం చేస్తున్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తే ఎలాంటి వ్యాధులు రాకుండా 100 ఏళ్లు జీవించవచ్చని చాలా మందికి అర్థం అవుతోంది. అందుకనే ఆరోగ్యకరమైన మార్గాల వైపు చూస్తున్నారు. అయితే శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకునేందుకు పలు రకాల ఆహారాలు కూడా ఎంతగానో దోహదపడతాయి. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మనకు అనేక విధాలుగా మేలు జరుగుతుంది. అయితే అలాంటి ఆహారాలు మనకు అందుబాటులోనే ఉన్నాయి. కానీ చాలా మందికి వాటి గురించి తెలియదు. వాటిల్లో బార్లీ గింజలు కూడా ముఖ్యమైనవే అని చెప్పవచ్చు.



**మలబద్దకం తగ్గుతుంది..:** బార్లీ గింజలు మనకు మార్కెట్‌లో లభిస్తాయి. వీటిని బీర్ తయారీకి ఉపయోగిస్తారని అందరికీ తెలిసిందే. అయితే బార్లీ గింజలను నీటిలో మరిగించి ఆ నీళ్లను రోజూ తాగుతుంటే ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు. బార్లీ గింజలను గుప్పెడు తీసుకుని 2 గ్లాసుల నీటిలో వేసి మరిగించాలి. అనంతరం ఈ నీళ్లను వడకట్టి ఒక గ్లాస్ మోతాదులో రోజూ ఉదయం, సాయంత్రం తాగాలి. రెండు సార్లు తాగలేమని అనుకునేవారు రోజుకు 1 గ్లాస్ తాగవచ్చు. బార్లీ గింజల నీళ్లు చప్పగా ఉంటాయి. కనుక రుచి కోసం ఆ నీటిలో తేనె, నిమ్మరసం వంటివి కలిపి కూడా తాగవచ్చు. ఇలా బార్లీ గింజల నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు. బార్లీ గింజల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. దీంతో రోజూ సుఖ విరేచనం అవుతుంది.

**హార్ట్ ఎటాక్ రాదు..:** బార్లీ గింజల నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ నీళ్లను రోజూ తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. ఇన్‌ఫెక్షన్లు రాకుండా అడ్డుకోవచ్చు. బార్లీ గింజల నీళ్లను సేవిస్తుంటే రక్తంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. ఫలితంగా హార్ట్ ఎటాక్ రాకుండా కాపాడుకోవచ్చు. అలాగే ఈ నీళ్లను సేవిస్తుండడం వల్ల షుగర్ లెవల్స్‌ను కూడా తగ్గించుకోవచ్చు. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. డయాబెటిస్ ఉన్నవారికి బార్లీ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. రోజూ తాగితే ఎంతగానో ఫలితం ఉంటుంది.

**అధిక బరువు తగ్గుతారు..:** అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారికి బార్లీ నీళ్లు ఒక వరం అనే చెప్పవచ్చు. ఈ నీటిని సేవించడం వల్ల శరీరంలోని కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. కిడ్నీ స్టోన్స్ ఉన్నవారికి కూడా బార్లీ నీళ్లు ఎంతో అద్భుతంగా పనిచేస్తాయి. ఈ నీళ్లను రోజూ సేవిస్తుంటే కిడ్నీల్లోని రాళ్లు కరిగిపోతాయి. డీహైడ్రేషన్ సమస్యకు బార్లీ గింజల నీళ్లు అద్భుతంగా పనిచేస్తాయి.

శరీరంలో ద్రవాలు ఎక్కువగా లేక తరచూ డీహైడ్రేషన్ బారిన పడేవారు రోజూ ఉదయం బార్లీ నీళ్లను తాగితే ఎంతగానో ప్రయోజనంఉంటుంది. ఇలా బార్లీ గింజల నీళ్లను రోజూ తాగడం వల్ల అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఈ నీళ్లను రోజూ సేవించడం మరిచిపోకండి.



## తరచూ వాల్‌నట్స్ తింటే
## క్యాన్సర్‌లు మీ దరిదాపుల్లోకే రావు..!

బాగా ఖరీదైన వాల్ నట్స్‌ను ఒకప్పుడు బాగా డబ్బులు ఉన్నవారు మాత్రమే తినేవారు. అందుకేఖరీదైన పంట కావడం, డిమాండ్ తక్కువగా ఉండటం కారణంగా చాలా తక్కువగా వాల్ నట్స్‌ను సాగుచేసే వారు. అయితే వాల్ నట్స్‌తో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలిసిన తర్వాత వీటికి డిమాండ్ పెరిగింది. మధ్యతరగతి ప్రజలు కూడా వాల్‌నట్స్‌ను తమ ఆహారంలో బాగం చేసుకుంటున్నారు. దాంతో విదేశాల్లో ఉత్పత్తి అయ్యే టాప్-10 వ్యవసాయ ఉత్పత్తుల్లో వాల్‌నట్స్ కూడా చేరాయి. మరి వాల్‌నట్స్‌తో ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు చూద్దాం..

**గుండెకు:** వాల్‌నట్స్‌లో ఆల్ఫా-లినోలెనిక్ యాసిడ్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఇవి శరీరంలో వాపును తగ్గించడంలో కీలకంగా పనిచేస్తాయి. నిజానికి ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉండే గింజల్లో వాల్‌నట్స్ కూడా ఒకటి. వీటిలో ఉండే ప్రత్యేక గుణాలు గుండెజబ్బుల నుంచి రక్షణనిస్తాయి.

**మెదడుకు:** వాల్‌నట్స్‌లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ సమ్మేళనాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయని వృద్ధాప్యంతో వచ్చే మానసిక క్షీణతను నెమ్మదించేలా చేస్తాయని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇవి మీ జ్ఞాపకశక్తిని పెంచడంలో కూడా కీలకపాత్ర పోషిస్తాయి.

**గట్ ఆరోగ్యం:** మీ పేగులు, పేగులలోని బ్యాక్టీరియా సూక్ష్మజీవులు కూడా మీరు ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో అవసరం. వాల్‌నట్‌లు పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని పరిశోధనలు చెబుతున్నాయి. క్లినికల్ ట్రయల్స్‌లోనూ ఇదే విషయం వెల్లడైంది.

ప్రతిరోజూ వాల్‌నట్స్‌ను తినేవారు ఆరోగ్యకరమైన గట్ బ్యాక్టీరియాను కలిగి ఉన్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి.మీ గట్‌లోని సూక్ష్మజీవులు వాల్‌నట్‌లలో ఉండే సమ్మేళనాలను తీసుకుంటాయి. తర్వాత యురోలిథిన్ సమ్మేళనాలను ఉత్పత్తి చేస్తాయి.



## రోజూ ముల్లంగిని తింటే
## ఏం జరుగుతుందో తెలుసా..?

రోజూ ఎవరైనా కానీ ఇష్టమైన ఆహారాలను తినేందుకే చూస్తుంటారు. ఇష్టం లేని ఆహారాలను అసలు ముట్టుకోరు. ఇంట్లో ఏదైనా ఇష్టం లేని కూర చేస్తే ముద్ద కూడా ముట్టరు. అయితే ఇలా చాలా మందికి రకరకాల ఆహారాలు అంటే ఇష్టం ఉండదు. అలాంటి ఆహారాల్లో ముల్లంగి కూడా ఒకటి. ఇది ఘాటైన వాసన, రుచిని కలిగి ఉంటుంది. కనుక చాలా మంది దీన్ని తినేందుకు అయిష్టతను ప్రదర్శిస్తుంటారు. ముల్లంగితో చాలా మంది కూర లేదా పచ్చడి చేస్తుంటారు. దీన్ని ముక్కలుగా కట్ చేసి సాంబార్ వంటి వాటిలోనూ వేస్తుంటారు. అయితే వాస్తవానికి ముల్లంగి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ఈ క్రమంలోనే రోజుకు 1 ముల్లంగిని తింటే అనేక లాభాలను పొందవచ్చు.

**ఇమ్యూనిటీ పెరుగుతుంది..:**

ముల్లంగి మనకు ఎక్కువగా లభిస్తుంది. ఇది సీజన్‌లో ఎక్కువగా వస్తుంది కానీ ఏడాది పొడవునా మనకు అందుబాటులో ఉంటుంది. అందువల్ల ముల్లంగిని రోజూ తినడంలో ఎలాంటి ఇబ్బంది ఎదురు కాదనే చెప్పాలి. ఇక ముల్లంగిని సలాడ్స్, పరాటాలు, చట్నీల్లో తినవచ్చు.

ఇందులో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అందువల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇంకా ముల్లంగిని తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. కనుక రోజుకు ఒక ముల్లంగిని ఆహారంలో భాగం చేసుకోవాల్సి ఉంటుంది.

**జీర్ణవ్యవస్థకు..:** ముల్లంగిలో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ఫైబర్ వల్ల సుఖ విరేచనం అవుతుంది. దీంతో మలబద్దకం సమస్య నుంచి బయట పడవచ్చు. ముల్లంగిని తినడం వల్ల పైత్య రసం ఉత్పత్తి అవుతుంది. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఫలితంగా పిత్తాశయం సక్రమంగా పనిచేస్తుంది.

## ఈ ఆహారాలను తీసుకుంటే
### మీ శరీరంలో క్రిములు అసలు ఉండవు..!



మన శరీర రోగ నిరోధక వ్యవస్థ నిరంతరాయంగా పనిచేస్తూనే ఉంటుంది. శరీరంలోకి చేరే క్రిములను ఎప్పటికప్పుడు నాశనం చేస్తుంది. అయితే రోగ నిరోధక వ్యవస్థ పనితీరు సరిగ్గా లేనివారు, ఇమ్యూనిటీ తక్కువా ఉన్నవారు తరచూ రోగాల బారిన పడుతుంటా రు. ఎందుకంటే క్రిములు శరీరంలోకి ప్రవేశించిన తరువాత రోగ నిరోధక శక్తి కణాలు సరిగ్గా పనిచేయవు. లేదా కణాలు తగిన సంఖ్యలో ఉండవు. దీంతో శరీరం ఇన్ఫెక్షన్ లేదా రోగానికి వ్యతిరేకం గా పోరాడలేకపోతుంది. దీని వల్ల వ్యాధి తీవ్రత ఎక్కువవుతుంది. అయితే రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉంటే ఎలాంటి రోగాలు రావు. క్రిములు మన శరీరంలోకి చేరగానే వెంటనే రోగ నిరోధక వ్యవస్థ చంపేస్తుంది. కనుక క్రిములను చంపేందుకు గాను ఇమ్యూనిటీని పెంచే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది.

**నిమ్మకాయ..:** నిమ్మకాయలో విటమిన్ సిఅధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. నిమ్మకాయలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఉదయం నిమ్మకాయ నీళ్లను తాగితే శరీరంలోని వ్యర్థాలు బయటకు పోతాయి. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. నిమ్మరసం తాగడం వల్ల మన శరీరంలోకి క్రిములు చేరగానే వెంటనే రోగ నిరోధక వ్యవస్థ యాక్టివేట్ అయి క్రిములను చంపేస్తుంది. దీంతో రోగాలు రాకుండా ఉంటాయి. అందువల్ల రోజూ నిమ్మరసం తాగాలి.

లవంగాల్లో యూజినాల్ అనే సమ్మేళణం ఉంటుంది. ఇది యాంటీ మైక్రోబియల్ గుణాలను కలిగి ఉంటుంది.

**లవంగాలు..:** లవంగాలను మనం తరచూ మసాలా వంటల్లో వేస్తుంటాం. ఇవి ఇన్‌ఫెక్షన్లు రాకుండా రక్షిస్తాయి. ముఖ్యంగా లవంగాలను తీసుకోవడం వల్ల గొంతు నొప్పి, వాపులు, మంట ఉండవు. బాక్టీరియా, వైరస్‌లకు వ్యతిరేకంగా పోరాడడంలో లవంగాలు అద్భుతంగా పనిచేస్తాయి. అందువల్ల రోజూ లవంగాలను కూడా తింటుండాలి. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది.

ఇది యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. దీన్ని మనం రోజూ వంటల్లో వేస్తూనే ఉంటాం. పసుపును పాలలో కలిపి తాగితే బాక్టీరియా, వైరస్ ల నుంచి రక్షణ లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

శరీరంలోని వాపులు తగ్గిపోతాయి.

**వెల్లుల్లి..:** వెల్లుల్లిలో ఆల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది సహజ సిద్ధమైన యాంటీ బయోటిక్‌లా పనిచేస్తుంది. బ్యాక్టీరియా, వైరస్‌లను ఇది నాశనం చేస్తుంది. రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో దగ్గు, జలుబు, ఇన్‌ఫెక్షన్లు రావు.

అల్లంలో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. అందువల్ల అల్లం రసాన్ని తాగితే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. గొంతు నొప్పి, మంట నుంచి ఉపశమనం లభిస్తుంది. మీరు రోజూ తీసుకునే ఆహారంలో అల్లంను ఎలా అయినా తీసుకోవచ్చు. దీని వల్ల జలుబు నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అల్లంను తీసుకుంటే జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రోగాల బారి నుంచి రక్షణ లభిస్తుంది.

**తులసి..:** ఆయుర్వేదంలో తులసికి ఎంతో ప్రాధాన్యతను కల్పించారు. ఇందులో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల తులసి ఆకులతో తయారు చేసిన టీని తాగాలి. దీంతో ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. జ్వరం తగ్గుతుంది.

రోగ నిరోధక శక్తి పరుగుతుంది. దగ్గు,జలుబును తగ్గించడంలో తులసి ఆకులు అద్భుతంగా పనిచేస్తాయి. తేనెలో సహజసిద్ధమైన యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.తేనెను ఎంతో పురాతన కాలం నుంచే ఔషధంగాఉపయోగిస్తున్నారు. తేనెను తీసుకోవడం వల్ల గొంతు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. గాయాలపై తేనెను రాస్తే అవి త్వరగా మానుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుకోవచ్చు. దీంతో సీజనల్ వ్యాధులు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది.

# ఈ పండ్లను పొట్టుతో సహా తినాల్సిందే..



మనకు తినేందుకు అనేక రకాల పండ్లు అందుబాటులో ఉన్నాయి. కొన్ని రకాల పండ్లు మనకు సీజనల్‌గా లభిస్తాయి. ఇంకొన్ని మనకు ఏడాది పొడవునా అందుబాటులో ఉంటాయి. అయితే సీజన్లలో లభించే పండ్లను తినడంతోపాటు ఏడాది పొడవునా మనకు అందుబాటులో ఉండే పండ్లను సైతం తరచూ తినాల్సి ఉంటుంది. దీంతో శరీరానికి కావల్సిన పోషకాలు లభించడంతోపాటు రోగాలు రాకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు. ఆరోగ్యంగా ఉంటారు. అయితే కొన్ని రకాల పండ్లను కొందరు పొట్టు తీసి తింటుంటారు. కానీ అలా చేయకూడదు. పొట్టు తీయకుండానే తినాలి. దీంతో ఎక్కువ ఫలితం ఉంటుంది. ఇక ఏయే పండ్లను పొట్టుతో తినాలో ఇప్పుడు తెలుసుకుందాం.

జామ పండ్లు..: జామ పండ్లలో విటమిన్లు, మినరల్స్ అనేకం ఉంటాయి. ఈ పండ్లను కొందరు పొట్టు తీసి తింటారు. కానీ వీటిని పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. జామ పండ్లను పొట్టుతో తినడం వల్ల ఫైబర్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా లభిస్తాయి. ఇవి మనల్ని తాజాగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. అలాగే అంజీర్ పండ్లను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. వీటి పొట్టులో ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి.

ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాలు రాకుండా చూస్తాయి. అదేవిధంగా యాప్రికాట్స్‌ను కూడా పొట్టుతోనే తినాల్సి ఉంటుంది. యాప్రికాట్స్ మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలో లభిస్తాయి. ఇవి కాకుండా సాధారణ పండ్లు కూడా మనకు అందుబాటులో ఉంటాయి. వీటిని పొట్టుతో సహా తినాలి. దీంతో ఫైబర్, విటమిన్లు ఎ, సి లభిస్తాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

చెర్రీ పండ్లు..: వేసవిలో మనకు మామిడి పండ్లు అధికంగా లభిస్తాయి. ఈ సీజన్‌లోనూ మనకు అక్కడక్కడా ఈ పండ్లు కనిపిస్తుంటాయి. అయితే ఈ పండ్లను కూడా తొక్కతోనే తింటే మంచిది. కార్బైడ్ వేసి పండించిన పండ్లను మనం తొక్కతో తినలేం. కానీ సహజసిద్ధంగా పండిన పండ్లను మాత్రం కచ్చితంగా తొక్కతోనే తినాల్సి ఉంటుంది. మామిడి పండ్ల తొక్కలో అనేక విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ ఉంటుంది. దీంతో జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే చెర్రీ పండ్లను కూడా పొట్టుతోనే తినాలి.

ఇవి ఎంతో తియ్యగా ఉంటాయి. మనకు అనేక లాభాలను అందిస్తాయి. ఈ పండ్లను పొట్టుతో తింటే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు లభిస్తాయి. వీటిని మనం సాయంత్రం సమయంలో స్నాక్స్ రూపంలోనూ తినవచ్చు.

**ద్రాక్షలు..:** పీచ్ అనే పండ్లను కూడా పొట్టుతో తింటేనే మేలు జరుగుతుంది. ఈ పండ్లకు చెందిన పొట్టులో ఫైబర్, విటమిన్లు ఎ, సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. 100 గ్రాముల పీచ్ పండ్లను పొట్టుతో సహా తింటే 2 నుంచి 3 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్ సి కూడా పొందవచ్చు.

ఇవి మనకు రోగాలు రాకుండా రక్షిస్తాయి. ఇక ప్లమ్ అనే పండ్లను కూడా పొట్టుతో సహా తింటేనే మేలు జరుగుతుంది. వీటి పొట్టులో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా ఆంథోసయనిన్స్ ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతాయి. అలాగే ద్రాక్ష పండ్లను కూడా పొట్టుతో సహా తినాలి. కొందరు లోపలి గుజ్జు తిని తొక్కను ఉమ్మేస్తారు. అలా

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215